శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలి

- పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలు రీఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారం
- ప్రజా సమస్యల పరిష్కరించటం ఉద్యోగుల ముఖ్యమైన బాధ్యత
- రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీరాంప్రసాద్ సిసోడియా



**నెల్లూరు, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త – కలెక్టరేట్** శుక్రవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో పిజిఆర్ఎస్, రెవెన్యూ సదస్సులు, రీ సర్వే, భూ ఆక్రమణలు, భూ సంబంధిత కోర్టు కేసులు తదితర అంశాలపై జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లతో సమీక్ష చేశారు. ఈ సమీక్ష సమావేశంలో సిసోడియా మాట్లాడుతూ పిజిఆర్ఎస్లో వచ్చిన అర్జీలు రీ ఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా అర్జీలను పూర్తి స్థాయిలో విచారణ చేసిన తరువాత మాత్రమే డిస్పోస్ చేయాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్యలతో వచ్చే అర్జీదారులను వెయిట్ చేయించకుండా వారి పట్ల గౌరవ మర్యాదలతో వ్యవహరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కరించటం ఉద్యోగుల ముఖ్యమైన బాధ్యతని ఆయన పేర్కొన్నారు. రీసర్వే చేసిన భూముల కొలతలతో చిన్న చిన్న తేడాలుంటే రైతులను పిలిపించి నచ్చజెప్పి వీలు ఉన్నంతవరకు పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. భూములు ఆక్రమణ గురైతే ఆక్రమణలు తొలగించి మరల ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులను ఇబ్బందులు పెట్టకుండా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు సకాలంలో అందించాలన్నారు. చుక్కల భూముల విషయంలో ప్రత్యేక డ్రైవ్ పెట్టాలని సూచించారు. రెవెన్యూ రికార్డులన్నీ డిజిటలైజేషన్ చేయాలన్నారు. కోర్టు కేసులను తేలికగా తీసుకోకుండా వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి కౌంటర్ అఫిడవిట్లు ఫైల్ చేయాలన్నారు. నెల్లూరు జిల్లా తీర ప్రాంతంలో ఉంది కాబట్టి ప్రకృతి వైపరీత్యాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, కమ్యూనికేషన్ ప్లాన్ పక్కాగా రూపొందించుకోవాలని ఉన్నారు. జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాల ప్రకారం సమస్యలు పరిష్కారం నాణ్యతగా ఉండేటట్లు చూస్తామని ,అఫిడవిట్ల ఫైల్ చేయడంలో జాప్యం లేకుండా ఆర్డీవో తాసిల్దారులకు ఆదేశాలు ఇస్తామని లీగల్ సెల్ ఏర్పాటు చేసి కేసుల సత్వర పరిష్కారం చర్యలు తీసుకుంటామని ప్రధాన కార్యదర్శి జెసి వివరించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్, సూర్యతేజ, సబ్ కలెక్టర్ పూజ,డీఆర్ఓ జె.ఉదయ భాస్కర రావు, కావలి, ఆత్మకూరు ఆర్ డీ ఓ లు జిల్లా సర్వే అధికారి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న కోవూరు ఎమ్మెల్యే



**కోవూరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ కాళహస్తీశ్వరస్వామి.బ్రహ్మోత్సవాలలో పాల్గొనే మహిళా భక్తులందరికీ. వాయనం ఇచ్చేందుకు కోవూరు ఎమ్మెల్యే తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యురాలు వేమి రెడ్డి ప్రశాంతి రెడ్డి ముందుకు వచ్చారు. ఈ మేరకు ఈ ఉత్సవాల్లో పాల్గొనే మహిళ భక్తులందరికీ పసుపు కుంకుమ గాజులు రవిక పసుపు దారం వితరణగా ఇస్తామని ప్రకటించారు సనాతన సాంప్రదాయాన్ని పాటిస్తూ ముక్కం టీశ్వరుని సన్నిధికి వచ్చేవేలాది మంది మహిళా భక్తులకు వాయనం ఇచ్చేందుకు ముందుకు వచ్చిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దాతృత్సత్వం పట్ల మహిళా భక్తజనం. పరవశం చెందుతు న్నారు ఆలయ పాలక మండలి సైతం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి.ప్రత్యేకంగా ప్రశంసించడం జరిగింది

## అన్న క్యాంటీన్లకు ఏసీ సదుపాయం కల్పించండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** రానున్న వేసవికాలం ఎండ తీవ్రత దృష్ట్యా నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని ఏడు అన్న క్యాంటీన్లలో ఏసి సదుపాయం కల్పించి, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ శుక్రవారం 49వ డివిజన్లోని బిఈడి కాలేజ్, గవర్నమెంటు మోడల్ హైస్కూల్, దోర్నాల వీధి, ఈద్గా మిట్ట, గుండాల సు బ్బారెడ్డి తోట, జయలలిత నగర్ , పాత మున్సిపల్ ఆఫీసు రోడ్డు తదితర ప్రాంతాలలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అన్న క్యాంటీన్ ను కమిషనర్ సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లకు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ ను వినియోగించుకునేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. అన్న క్యాంటీన్లలో చల్లటి, సురక్షిత తాగునీరు ప్రజలకు అందుబాటులో ఉంచాలని, టోకెన్ విధానం ద్వారా మాత్రమే ప్రజలకు ఆహారాన్ని అందించాలని క్యాంటీన్ నిర్వహకులకు కమిషనర్ సూచించారు. డివిజన్ పరిధిలోని అన్ని డ్రైను కాలువలలో పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పను లను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. కొన్ని ప్రాంతాలలో డ్రైను కాలువలకు లెవెలింగ్ పనులను చేపట్టి మురుగునీటి ప్రవాహం సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా పర్యవేక్షించాలని, నీటి నాణ్యత పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించి నివేదికలను ఉన్నతాధికారులకు పంపించాలని సూచించారు. డివిజన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ పనులను వేగవంతం చేసి ప్రతి ఇంటి నుంచి భూగర్భ డ్రైను కనెక్షన్ తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. రామ్మోహన్, డిప్యూటీ కమిషనర్ చేన్నుడు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. చైతన్య, వెటర్నరీ డాక్టర్. మదన్మోహన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రహంతుజానీ రెవిన్యూ ఆఫీసర్ ఇనాయాతుల్లా, ఏ.సి.పి. ప్రకాష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, సచివాలయ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## రావూరులో భూమల సేకరణ కోసం ప్రజలతో ముఖాముఖి




**నెల్లూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త – కలెక్టరేట్** గుడ్లూరు మండలం రావూరులో భూసేకరణ విషయమై గ్రామ సచివాలయంలో ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వర రావుతో కలసి గ్రామ సభ నిర్వహించిన కలెక్టర్ ఒ.ఆ నంద్ పాల్గొన్నారు. రైతుల అభిప్రాయాలు తెలుసుకున్న కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతులకు మేలు జరిగే విధంగా ప్రయత్నం చేస్తాం అని కలెక్టర్ తెలిపారు. ఎక్కువ పెట్టుబడితో అతిపెద్ద రిఫైనరీ ఇక్కడ రాబోతుంది అని పోర్ట్ అనుబంధ పరిశ్రమల కోసం ఇక్కడ భూములు అవసరం వుంది అని ఇప్పటికే చెవూరులో భూసేకరణ ప్రక్రియ ప్రారంభించామని కలెక్టర్ అన్నారు. రావూరులో భూమల సేకరణ కోసం ప్రజలతో ముఖాముఖి చర్చించడానికి గ్రామానికి వచ్చామని ప్రభుత్వ రేట్ల ప్రకారం ఎకరం 16 లక్షల వరకు వస్తుంది అన్నారు చెట్లు,చిన్న చిన్న ఇల్లు, బావులు తట్ధితర వాటికి ఇంకా అదనంగా వస్తుంది అన్నారు.

కందుకూరు శాసనసభ్యులు మాట్లాడుతూ రామాయపట్నం పోర్ట్ రావడం మన అందరి అదృష్టం అని సింగరాయకొండ ఎస్ఆర్ఓ రేట్ల ప్రకారం ధర నిర్ణయించడం సబబు కాదు అన్నారు. మీ అందరి అభిప్రాయాలను తెలుసుకుని కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపుతాం, ముఖ్యమంత్రి రైతుల పట్ల నిబద్ధతతో ఉన్నారు. రేటు విషయం సిఎం దృష్టికి తీసుకు వెళతానని, శాసనసభ్యులు తెలిపారు. వీఆర్వోలు, ఆర్ఐ, అధికారులు గ్రామంలో వుండే రైతులు సమస్యలు పరిష్కరిస్తారు.

రైతుల అభిప్రాయాలు పక్క గ్రామాలలో ఇచ్చిన విదంగా మా భూములకు రేటు ఇవ్వాలి లని మా భూములు తీసుకుని వేరే ప్రాంతంలో భూములు, ఇల్ల స్థలం, ఇల్లు, నగదు ఇవ్వాలి లని వ్యవసాయం తప్ప వేరే ఏమి తెలియదు అని ఎకరాకు, 30 లక్షలు ఇవ్వాలని కొంత మంది, 50 లక్షలు ఇవ్వాలని మరి కొంత మంది కోరారు.

## మంత్రి నాదెండ్లకు ఘనస్వాగతం



**నెల్లూరు,ఫిబ్రవరి21 ప్రభాతవార్త– విద్య** రెండు రోజుల పర్యటన నిమిత్తం నెల్లూరుకు చేరుకున్న జనసేన పార్టీ పిఏసీ చైర్మన్, రాష్ట్ర సివిల్ సప్లయస్ మంత్రి నాదెండ్ల మనోహర్ కు ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు, వీరమహిళలు,జిల్లా ఉన్నతాధికారులు, రైస్మిలర్స్ అసోసియేషన్ నాయకులు ఘ స్వాగతం పలికారు. జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్కుమార్, జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్బాబులు మంత్రి నాందెడ్లకు పుష్పగుచ్చాలు అందించి ఘనస్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో పార్టీ కోర్ కమిటి సభ్యులు గునుకుల కిషోర్, నూనెమల్లికార్జునయాదవ్, ఏటూరి రవికుమార్, కృష్ణారెడ్డి, పావుజెన్ని చంద్ర శేఖర్రెడ్డి, గుడి హరిరెడ్డి, గుర్రం కిషోర్బాబు, ప్రసాద్యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**నెల్లూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త – కలెక్టరేట్** 23వతేది ఆదివారం జరుగబోవు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2మెయిన్ పరీక్షలు సక్రమ నిర్వహణకు జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ను ఏర్పాటుచేస్తున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయభాస్కర్రావు తెలిపారు. ఆదివారం ఉదయం 10:30నుండి 12:30 వరకు పేపర్ 1పరీక్ష,తిరిగి మధ్యాహ్నం 3:00నుండి 5:30 వరకు పేపర్2పరీక్ష జరుగుతుందని,జిల్లాలోని 7కేంద్రాల్లోఈపరీక్షలు జరుగుతా యని వివరించారు.ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం జిల్లాకలెక్టరేట్లో 22, 23వ తేదీల్లో రెండురోజులు కంట్రోల్ రూమ్ను (నెంబర్ : 0861 2331261)ఏర్పాటు చేస్తున్నట్లు డిఆర్ఓతెలిపారు.ఈపరీక్షలకు హాజరయ్యేఅభ్యర్థులు పరీక్షాకేంద్రాల అడ్రస్సమాచారం ,మరే తర సమాచారం కొరకు కంట్రోల్రూమ్ను సంప్రదించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## 2027 నాటికి దగదర్తి ఎయిర్ఫోర్ట్ పూర్తి

- అథారిటీ అధికారులతో కలిసి భూములను పరిశీలించిన ఎంపీ వేమిరెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్రావు, ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, కలెక్టర్ ఆనంద్





**దగదర్తి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త** 2027 నాటికి దగదర్తి ఎయిర్ఫోర్ట్ పూర్తవుతుందని, తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కలుగతాయని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్రావు, ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం ఎయిర్ఫోర్ట్ అథారిటీ అధికారులతో ఎంపీ వేమిరెడ్డి, రాజ్యసభ్యులు బీద, ఎమ్మెల్యే దగుమాటిలు భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిర్ఫోర్ట్ నిర్మాణంలో భూములు కోల్పోతునన్న రైతులకు, యువతకు ఉపాధి అవకాశం కలుగుతుందని అన్నారు. కృష్ణపట్నం పోర్టు, రామాయపట్నం పోర్టు అనుసంధానం చేస్తూ నెల్లూరు ఇంటర్నేషనల్ ఎయిర్ఫోర్ట్ నిర్మాణంతో పెగనుందన్నారు. 2019లో దగదర్తి విమానాశ్రయం ఏర్పాటుకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు భూమి పూజ చేస్తే వైసీపీ పాలనలో అడుగు ముందు పడని పరిస్థితి నెలకొందన్నారు. 1379 ఎకరాల్లో ఎయిర్ఫోర్ట్ నిర్మాణానికి ప్లాన్ చేశారని, 700 ఎకరాల భూసేకరణ పూర్తయిందన్నారు. మిగిలిన భూసేకరణ కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఎయిర్ ఇండియా అధికారులు టెండర్లు డీపీఆర్ మొదలైన పక్రియలను పూర్తి చేయాలని కోరారు. అన్ని పనులు పూర్తయితే త్వరలో కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్నాయుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా పనుల శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్రావుల సహకారంతో త్వరలో కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ రామ్మోహన్ నాయుడు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, తెలుగు వాడు కావడం ఎయిర్ఫోర్ట్ పనులు వేగవంతమయ్యాయి. ఒక్క రోజు వ్యవధిలో అధికారులను ఢిల్లీ నుంచి ఇక్కడికి పంపడం రామ్మోహన్నాయుడు చొరువ, ఇండోసెల్, బీపీసీఎల్ సహా అనేక కంపెనీలు నెల్లూరు వైపు అడుగులు వేస్తున్నాయి. గ్రామస్తులు ఇబ్బంది పడకుండా పరిశ్రమలు తీసుకురావడమే మా లక్ష్యం, ఎయిర్ఫోర్ట్ నిర్మాణం నెల్లూరు జిల్లా వాసుల చిరకాల కల అని టీడీపీ ఎన్డీఏలో భాగ స్వామ్యం కావడం రాష్ట్ర అభివృద్ధికి బలంగా దోహదపడుతుందని, భూములు కోల్పోతున్న ఈ ప్రాంత అభివృద్ధికి రైతులు ఎంతగానో సహకరిస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ప్రస్తుతం మన దగ్గర ఉన్న భూములతో ఎయిర్ఫోర్టు పనులు ప్రారంభించవచ్చని, ఎయిర్ఫోర్ట్ భూముల సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు. వీరితో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పార్టీ బలోపేతానికి సమీష్టిగా కృషిచేయ్యాలి

- త్వరలో జిల్లాలో పర్యటించనున్న జనసేనాని పవన్
- కష్టపడిన వారికి పార్టీలో సముచిత స్థానం
- జనసేన పార్టీ పిఏసీ చైర్మన్, మంత్రి నాదెండ్ల వెల్లడి



**నెల్లూరు,ఫిబ్రవరి21 ప్రభాతవార్త–విద్య** జిల్లాలో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమీష్టికి కృషిచేయ్యాలని జనసేన పార్టీ పిఏసీ చైర్మన్, రా ష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆయన శుక్రవారం నెల్లూరు నగరాకి చేరుకున్నారు. అనంతరం జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి స్ధానిక కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 నియోజక వర్గాల్లోని ఇన్చార్జ్లు, కోర్ కమిటీ సభ్యులు, నాయకులు, వీరమహిళలలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్బంగా నాదెండ్ల మాట్లాడుతు జనసేన అధినేత పవన్కళ్యాణ్ పెరిగి ప్రాంతం కావటంతో ఆయనకు నెలూరుజిల్లాపై ప్రత్యేకమైన శ్రద్ద ఉందన్నారు. పార్టీని క్షేత్ర స్ధాయి నుండి బలోపేతం చేయటమే లక్ష్యంగా అందరూ కలిసి పరిచేయ్యాలని సూచించారు. పార్టీలో క్రమశిక్షణ మీరిన వారిని ఉపేక్షించబోమని , అలాగే కష ్టపడిన వారికి సము చిత స్ధానం దక్కుతుందన్నారు. త్వరలోనే జిల్లాలో జనసేనాని పవన్కళ్యాణ్ పర్యటించను న్నారని, నియోజవర్గ, మండల, గ్రామ స్ధాయి కమిటీలు పూర్తి స్ధాయిలో ఏర్పాటుచయనున్నామన్నారు. ప్ర జా సమస్యలను దృష్టి సారించాలని, అధికారుల కు,ప్రజలకు మధ్యవారధిలా కార్య కర్తలు ఉండాల న్నారు. నిత్యం ప్రజల్లో మమేకమై అధినేత ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. పార్టీ జా తీయ మీడియా ప్రతినిధి, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్కుమార్, పార్టీ కోర్ కమిటీ సభ్యులునూనెమల్లిఖార్జునయాదవ్, గునుకుల కిషోర్, దుగ్గిశెట్టి సుజయ్బాబు, నాయకులు గుడి హరిరెడ్డి, పావుజెన్ని చంద్రశేఖర్రెడ్డి,ఏటూరి రవికుమార్, కృష్ణారెడ్డి,నలిశెట్టి శ్రీధర్,విజయలక్ష్మీ, పాల్గొన్నారు.

## పధకాల అమలుకు వేగవంతమైన చర్యలు

- భారత ప్రధాని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కలలు కంటున్న వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా వివిధ పధకాల అమలుకు వేగవంతమైన చర్యలు
- 20 సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్




**నెల్లూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త – కలెక్టరేట్** శుక్రవారం నగరంలోని జెడ్పి సమావేశం హాల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పధకాలను జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్తో కలసి సమీక్షించారు. భారతదేశాన్ని విశ్వగురుగా తీర్చిదిద్దే క్రమంలో అమలు చేయాల్సిన విధానాలు, వాటి ద్వారా భవిష్యత్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ కేంద్ర ప్రభ్నుత్వ ద్వారా జిల్లాలో అమలవుతున్న వివిధ రకాల పథకాల గురించి వివరించారు. అనంతరం 20 సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ ఆనంద్ లతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ వినియోగం, జల్ జీవన్ మిషన్ అమలు తీరు, అమృత్ పథకం నిధుల వినియోగంతో సాధించిన ఫలితాలు, అమృత్ 2.0 లక్ష్యాలు, గ్రామీణ సడక్ యోజన, లాక్ పతి దీదీ, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, పీఎంసూర్యఘర్, కుసుమ్, పీఎం ఆవాస యోజన, పీఎం విశ్వకర్మ యోజన వంటి కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుతో పాటు, జిల్లాను ఎలక్ట్రానిక్ హబ్గా, వస్తు తయారీ కేంద్రంగా మలచడానికి ప్రణాళికలు రచించడం, జిల్లాలో పారిశ్రామికీకరణ అభివృద్ధి తదితర అంశాల పైన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో సమీక్ష చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వివిధ పథకాలకు మంజూరవుతున్న నిధులు అర్హులైన అందరికీ అందాలన్నారు. గత ప్రభుత్వంలో జల జీవన మిషన్ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. అదే విధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పూర్తయిన ఇళ్లలో కూడా లబ్ధిదారులు చేరలేదన్నారు. అలాగే అమృత్ పథకం వినియోగంలో కూడా నిధులు ఖర్చు పెట్టలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు కేంద్ర నిధుల కోసం తీవ్ర కృషి సల్పుతున్నారని, ఆయా పథకాలను మెరుగైన రీతిలో లబ్ధిదారులకు అందించుటకు అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలోని సోమశిల, కండలేరు ప్రాజక్టులు జిల్లాకే కాకుండా సమీప కడప, అన్నమయ్య జిల్లాలకు నీటి వనరులను అందించే సౌలభ్యం ఉన్నవని తెలిపారు. అదే విధంగా పిఎం సూర్యఘర్ యోజన పథకం ద్వారా ప్రతి ఇంటిని విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చాలనే ఉద్దేశంతో తయారు చేశారని, ఇందుకోసం విద్యుత్తు, సెర్ప్, మెప్మా, మున్సిపల్ శాఖల అధికారులు సంయుక్తంగా నిర్ణీత లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు.అదేవిధంగా రాష్ట్రీయ గోకుల్మిషన్ ద్వారా మేలురకం పశువుల సంతాన ఉత్పత్తి పెంచడం, ఆవులు , గేదెలను సబ్సిడీ పైన రుణాలు అందించడం ద్వారా పాల ఉత్పత్తి పెంచి గ్రామీణులకు అదనపు ఆదాయం చేకూర్చడానికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తుందన్నారు. అలాగే జిల్లాలో కృష్ణపట్నం పోర్ట్, పూర్తి కావస్తున్న రామాయపట్నం పోర్ట్ చుట్టుపక్కల ప్రాంతాల్లో పరిశ్రమ ల ఏర్పాటుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. జిల్లాలో ఉపాధి అవకాశాలు పెంచి జిల్లాను స్వర్ణాంధ్రలో భాగస్వామ్యం అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకుని వికసిత భారత్కు బాటలు వేయాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మాష్టర్ ప్లాన్తో పెంచలకోన దేవస్దానంలో అభివృద్ది పనులు : మంత్రి ఆనం



**రాపూరు ఫిబ్రవరి 21 ప్రభా తవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచల కోన మాష్టర్ ప్లాన్తో అభివృద్ది పనులు చేపడతామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం పెంచల కోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి వారిని వెంక టగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామ కృష్ణా, జిల్లా సెంట్రల్ బ్యాంకు మా జీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజ యరెడ్డితో కలిసి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కోనకు వచ్చిన మంత్రి ఆనంకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి.స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఆస్దాన మండపంలో ఆలయ అర్చక స్వాములు వేద మంత్రాలతో ఆయనకు ఆశీర్వచనాలు అందజేసి స్వామి వారి తీర్ద ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్బంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనలతో ప్రతిదేవస్దానంలో ఆగమ పండి తుల పర్యవేక్షణలో ఆగమశాస్త్రం ప్రకారం పూజా కైంకర్యాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ది పనులకు కూడా ఆగమశాస్త్రం ప్రకారం నిర్వహిస్తున్నామనిఅన్నారు. మేనెలలో జరిగే శ్రీపెనుశిల లక్ష్మీనంసింహస్వామి బ్రహ్మోత్సవాలలోపు ఆలయంఅభివృద్దిపై తయారు చేసిన మాష్టర్ ప్లాన్ను ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు,వెంకటగిరి ఎమ్మెల్యే కురుగుండ్ల రామకృష్ణ సహకారంతో మాష్టర్ ప్లాన్ ప్రకారం పెద్ద ఎత్తున అభివృద్ది కార్యక్రమాలు ఆగమశాస్త్రం ప్రకారం చేపడతామని అన్నారు.కోనలో తిరుమల తిరుపతి దేవస్దానం ఆద్వర్యంలో పూర్తి అయి వున్న నిర్మాణాలను టిటిడి అధికారులను సంప్రదించి వాటిని కూడా దేవస్దానం పరిధిలోకి తీసుకొని రావడం జరుగుతుందని అన్నారు. మంత్రి వెంట సోమశిల ప్రాజక్టు అద్యక్షులు కేశవ చౌదరి, రాపూరు మండల టిడిపి యువనేత చెన్ను అశోక్రెడ్డి, మండలటిడిపి అద్యక్షులుదండోలు వెంకట శ్వర్లురెడ్డి,మండల టిడిపినాయకులు నల్లవడ్ల వెంకటరమణారెడ్డి, మధుసూదన్రెడ్డి, జిల్లా దేవదాయశాఖాదికారి కోవూరు జనార్దన్రెడ్డి, ఆలయ డిప్యూటి కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పలువురు తెలుగుదేశం పార్టీనాయ కులు, కార్యకర్తలున్నారు.

## రసాబసగా జెడ్పీ ఏడు స్థాయి సంఘ సమావేశాలు



**నెల్లూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త – కలెక్టరేట్** నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ ఏడు స్థాయి సంఘం సమావేశాలు రసాబసగా శుక్రవారం నూతన జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్ పర్సన్ ఆనం మరణం అధ్యక్షతన జడ్పీ సీఈవో విద్యారమ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లాలోని జడ్పి టిసి కోఆప్షన్ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశానికి ఆ యా శాఖల జిల్లా అధికారులు హాజరై జడ్పిటిసి అడిగిన అంశాలను సమాధానం ఇవ్వడం జరిగింది మొదటగా కలువై వై జడ్పిటిసి మాట్లాడుతూ జగనన్న లేఔట్కి సంబంధించి పలు అంశాలు ప్రసంగించారు దానికి ఆ శాఖ అధికారులు సానుకూలంగా స్పందించి జవాబు ఇవ్వడం జరిగింది తర్వాత అనంతసాగర రమ్ రన్ జడ్పిటిసి మాట్లాడుతూ ఆర్వోప్లాంట్లు నీటిఅంశాలపై ప్రశ్నించడం జరిగింది. ప్రభుత్వ ఆరో ప్లాంట్లో మండలాల్లో శిథిలాల వ్యవస్థలో ఉన్నాయని ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే మరమ్మతులు చేసి యధావిధిగా ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఈ సందర్భంగా ప్రశ్నించారు. అలాగే మర్రిపాడు మండలం బుధవారం గ్రామంలో వాటర్ ప్లాంట్, బిల్లులు ఇప్పుడు దాకా రాలేదని ప్రశ్నించారు కావలి జడ్పిటిసి మాట్లాడుతూ సీసీ రోడ్లు సచివాలయ నిర్మాణాలు రైతు భరోసా కేంద్రాలు, ఆర్డబ్ల్యూఎస్ బిల్లులు కాలేదనిలు, డబ్బులు ఆగిపోయాయని ఎం బుక్లో కూడా ఇప్పటివరకు అమలు చేయలేదని, సంబంధిత అధికారులు అడిగితే సైట్లు పనిచేయడం లేదని ప్రశ్నించగా దానికి సంబంధిత అధికారులు ప్రభుత్వం భవనాలు ఆపమనిగాని బిల్లులు ఆపమని గాని ఎక్కడ చెప్పలేదని అన్నిబిల్లులు తప్పకుండా అయిపోతాయని ఫండ్స్వచ్చిన వెంటనే పడిపోతాయని సంబంధిత శాఖ అధికారులు తెలియజేశారు.

## కన్నుల పండుగుగా శ్రీ సీతారాముల కళ్యాణం



**కలువాయి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** కళ్యాణం కమనీయం శ్రీ సీతారాముల కళ్యాణ వైభోగం. మండలంలోని దాచూరు గ్రామం లో నూతనంగా నిర్మించిన శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మండపం నందు ప్రారంబోత్సవం సందర్బ ంగా మొదట శ్రీ సీతారాముల కళ్యాణ మ హోత్సవాన్ని శుక్రవారం వేద పండితులు కన్నుల పండుగగా నిర్వహించారు. కార్యక్ర మంలో భాగంగా ఉదయం మహాగణపతి పూజ, పుణ్యాహవచనం, మండపారాధన, వాస్తు శాంతిహోమం, పూజా కార్యక్రమాలు నిర్వహించగా అనంతరం కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించే సమయంలో నిర్వాహ కులు స్వామి,అమ్మవార్లకు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను సాంప్రదాయ బద్దంగా కళ్యాణ మహో త్సవంలో అందజేశారు. కళ్యాణ మహోత్సవం అనంతరం వేద పండితులు వేద ఆశ్వీరచరంను కళ్యాణ నిర్వాహకులకు వేదపండితులు అందజేశారు.భక్తులకు తీర్ధ ప్రసాదాలతోపాటు ముత్యాల తలంబ్రాలు, సుమంగళ ద్రవ్యాలను అందజేశారు.ఈకార్యక్రమాన్ని వేదపండితులు శివాస్వామి, సునీల్‌స్వామిలు నిర్వహిం చగా అమరా శ్రీరాములు శ్రేష్టి అమరా శరత్‌బాబు, శ్రీదివ్య,దంపతులు,రాచపూడి పెంచలకుమార్,పద్మజా దంపతులు కార్యక్రమంలో ఆశీనులైయ్యారు.అనంతరం దేవాదాయ ధర్మదాయశాకా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,వెంకటగిరి శాసనసభ్యురలు కురుగొండ్ల రామకృష్ణాలు స్వామి వారిని దర్శించుకున్నారు. వేదపండితులు వారికి ఆశీర్వచనాలు అందజేశారు.

## కార్పోరేషన్ రుణాల లబ్దిదారులకు ఇంటర్వ్యూలు



**సీతారామపురం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** మండలంలోని స్దానిక ఎంపిడిఒ కార్యాలయం నందు శుక్రవారం బిసి,ఒసి,కాపు ,కార్పోరేషన్‌లకు రాయితీ రుణాల ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులను ఎంపిడిఒ ఎం.బాస్కర్,కెనరా బ్యాంకు మేనేజర్ జశ్వంత్,పంజాబ్ నేషనల్ బ్యాంకు మేనేజర్ సునీల్ ఆద్వర్యంలో ఇంట ర్వ్యకు వచ్చిన వారి సర్టిఫికేట్లు పరిశీలించారు. మొత్తం 42 రుణాలకు 247 మంది అప్లయ్ చేసుకు న్నారు.అర్హత కలిగిన వారికి రాయితీ రుణాలు వచ్చేలా చేస్తామని తెలిపారు.

## వైసిపి కావలి నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు వీరే



**కావలి, ఫిబ్రవరి21 ప్రభాతవార్త :** వైసిపిపార్టీ అధ్యక్షులు వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు వైసిపి కావలి నియోజకవర్గ అనుబంధవిభాగాల అధ్యక్షుల జాబితాను ఆ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శుక్రవారం విడుదల చేశారు. యూత్‌వింగ్ అధ్యక్షుడుగా సమాధి చైతన్య, మహిళావిభాగం అధ్యక్షురాలుగా నందనవనం సీతాలక్ష్మి, రైతువిభాగం బత్తల మోహన్‌రెడ్డి, బిసిసెల్ సన్నిబోయిన ప్రసాద్, ఎస్‌సిసెల్ కళ్యాణ్‌కుమార్, ఎస్‌టి సెల్ బాపట్ల వెంకటపతి, మైనారిటి సెల్ షేక్.గయాజ్, స్టూడెంట్‌వింగ్ పామంజి శ్యామ్, కావలి మున్సిపల్ విభాగం అధ్యక్షుడు కనపర్తి రాజశేఖర్‌లను నియమించినట్లు తెలిపారు. లీగల్‌సెల్ విభాగం అధ్యక్షులుగా ఎస్‌ఎక్స్ కెనడి, వైయస్‌ఆర్ టియుసి విభాగం అధ్యక్షులుగా ఎం.సుబ్బారెడ్డి, ఐటివింగ్ విభాగం అధ్యక్షుడిగా శ్రీహర్షలను నియమించినట్లు తెలిపారు. వీవర్స్‌వింగ్‌కు మేడ మాధవ, గ్రీవెన్స్‌సెల్ పిట్టు శ్రీనాథ్, పంచాయితీరాజ్‌వింగ్ చింతలబోయిన వెంకటేశ్వర్లు, వాలెంటీర్స్‌వింగ్ మేక విజయరావు, అంగన్‌వాడివింగ్ నుశెట్టి పోలేశ్వరి, దివ్యాంగుల విభాగం పోసిన వెంకటరావు, కల్చరల్‌వింగ్ విభాగం అధ్యక్షులుగా నాసిన శివలింగయ్య, ఆర్‌టిఐవింగ్ పేరం నర రాజు, వాణిజ్య విభాగం అధ్యక్షులుగా నల్లూరు రమేష్, క్రిష్టియన్ మైనార్టిసెల్ అధ్యక్షులుగా బోగిరి విన్‌సెట్, డాక్టర్స్ విభాగం అధ్యక్షులుగా డాక్టర్ శ్రీరామ్‌మనోహర్‌బాబు, ఇంటలెక్చువల్స్‌ఫోరం నాగరాజు బిటిటిఆర్, సోషల్‌మీడియావింగ్ అధ్యక్షులుగా రామాపురం ప్రవీణ్, బూత్‌కమిటి అధ్యక్షులుగా సి.వరుణ్‌రెడ్డి, పబ్లిసిటివింగ్ అధ్యక్షులుగా పుల్లా శ్రీనివాసులురెడ్డిలను నియమించినట్లు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారందరికి శుభాకాంక్షలు తెలిపారు.

## మేకపాటి గౌతమ్ రెడ్డి వర్ధంతికి నివాళి తెలిపిన వైసీపీ నాయకులు



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** దివంగత నేత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి మూడవ వర్ధంతి సందర్బంగా జిల్లాలోని వైసిపి నాయకులు శ్రేణులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. నెల్లూరు డైకాస్ రోడ్డు సెంటర్లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు తెలిపారు. అనంతరం ఆయన నివాసంలో చిత్రపటానికి పూలు వేసి సంతాపం తెలిపారు. ఆయన అభిమానులు జోహార్ గౌతమ్ రెడ్డి నినాదాలతో నివాసం మారు మోగింది. గౌతమ్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించేందుకు మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్. సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎమ్మెల్సీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రూరల్ ఇంచార్జ్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి, ఆయన ప్రాతినిథ్యం వహించిన ఆత్మకూరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున నాయకులు ఆయన అభిమానులు నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆత్మకూరు వైసిపి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే విక్రం రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఐటీ మంత్రిగా జిల్లాలో నే కాక రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకున్న గౌతంరెడ్డి మన ముందు లేకపోవడం చాలా బాధాకరమన్నారు. గౌతమ్ రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్బంగా వచ్చిన వైసీపీ నాయకులు కార్యకర్తలతో ఆయన తండ్రి మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి మేకపాటి గౌతంరెడ్డి జ్ఞాపకాలను పంచుకున్నారు.

## సోషల్ మీడియా కన్వీనర్‌గా రఫీ



**కొడవలూరు (విడవలూరు), ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ వైకాపా సోషల్ మీడియా కన్వీనర్ గా ఎస్ కే రఫీ నియమితులైనారు. ఈ సందర్బంగా రఫీ మాట్లాడుతూ తమపై నమ్మకంతో మాజీ మంత్రి, వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి నలపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి ధన్యవా దాలు తెలిపారు. పార్టీ కోసం పనిచేస్తా,కోవూరు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు,ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం చేరవేయడం జరుగుతుందన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి, రంజిత్ కుమార్ రెడ్డి, దొడ్డం నిరంజన్ బాబు రెడ్డి, వీరి చలపతిరావుకి కృతజ్ఞతలు తెలిపారు. కొడవలూరు మండల వైకాపా కన్వీనర్ చిమటా శేషగిరి, దామేగుంట సర్పంచ్ హరిత నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గా ఎస్ కే రఫీ ఎంపిక కావడంతో అభినందించారు.

## ఆగని తెల్లరాయి అక్రమ రవాణా



**ఉదయగిరి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ప్రభుత్వం నిషేధం విధించిన తెల్లరాయి తవ్వకాలకు, తరలింపుకు ఎలాంటి అనుమతులు ప్రస్తుతం ఇవ్వకున్నా. ఉదయగిరి నియోజకవర్గంలో మాత్రం తెల్లరాయి తవ్వకాలు యధేచ్ఛగా సాగుతున్నాయి. ఈ అక్రమ రవాణా వల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం భారీగా గండి పడుతుందని ప్రజలు ఆరోపిస్తు న్నారు. గత ప్రభుత్వంలో కోట్ల రూపాయల విలువైన తెల్లరాయి అక్రమ మార్గం ద్వారా వ్యాపారులు సొంతం చేసుకున్నారు. అది గ్రహించిన కూటమి ప్రభుత్వం తెల్లరాయి తవ్వకాలను తాత్కాలికంగా నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉదయగిరి కేంద్రంగా చేసుకున్న వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తూ అధికారులను ప్రలోభ పెట్టుకుని అక్రమ మార్గం ద్వారా అర్ధరాత్రి తవ్వకాలు జరిపి తరలిస్తున్నారు. అనుమతులు లేకున్నా కూడా ప్రభుత్వ భూముల్లో రాత్రికి రాత్రే తెల్లరాయి పెకలించి అనుమతి ఉన్న యార్డుల్లోకి చేరవేస్తున్నారు. సీజేఎఫ్‌అసైన్ పట్టాదారు భూములు అన్న వ్యత్యాసం లేకుండా రైతులకు ప్రభుత్వ అధికారులకు కూడా తెలియకుండా అక్రమ తవ్వకాలు సాగిస్తున్నారు. వరికుంటపాడు మండలం రామాపురం పరిసర ప్రాంతాల్లో గ్రామం మొత్తం ఎదురు తిరిగినప్పటికి లెక్క చేయకుండా తవ్వకాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ తెల్లరాయి తవ్వకాలతో విలువైన ప్రభుత్వ పొలాలు గుంటల మయంగా మారిపోయి మూగజీవాల ప్రాణాలు సైతం బలిగొంటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయగిరి నియోజకవర్గ పరిసర ప్రాంతాల్లో అత్యంత విలువైన క్వాలిటీ కలిగిన తెల్లరాయి ఉండటంతో అడ్డగోలు తరలింపుకు తెరలేపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు విలువైన ఖనిజ సంపదను కాపాడుకుని ప్రభుత్వానికి ఆదాయాన్నిచ్చే విధంగా చొరవ చూపాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## మాజీ మంత్రి ప్రసన్న వెంట నడుస్తాం : కన్వీనర్ జయప్రకాష్



**విడవలూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** మండలం రామచంద్రాపురం పంచాయతీ వెంకట నారాయణ పురం గ్రామానికి చెందిన కూనాసి జయ ప్రకాష్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తమపై నమ్మకంతో ఎంపిక చేసినట్లు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, మండల కమిటీ సభ్యులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే ఆదేశం నీటి సరఫరా అందిస్తాం



**కొడవలూరు (విడవలూరు), ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశంతో మండలంలో త్రాగు నీటి సమస్యలపై పరిష్కారం కొరకు శుక్రవారం పెమ్మారెడ్డిపాలెం, దరువు దెబ్బ, రమణారెడ్డి గుంట, సంగాయపాలెం గ్రామాలలో పర్యటించి ప్రజల నుండి సమస్యలను తెలుసుకున్నట్లు ఎంపీడీవో వెంకట సుబ్బారావు పేర్కొన్నారు. మరమ్మతులకు గురైన మోటార్లు వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు నీటి సరఫరా అందిస్తామని తెలియజేశారు. నూతన త్రాగునీరు ట్యాంకులను కూడా ఏర్పాటు. తాగునీటి సమస్యపై గ్రామ సర్పంచితో మాట్లాడి 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి త్రాగనీటి సమస్య లేకుండా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ హరిత, పంచాయతీ కార్యదర్శి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం: ఎంఈఓ



**ఉదయగిరి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని ఉదయగిరి మండల విద్యాశాఖాధికారి–2 తోట శ్రీనివాసులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జి.చెర్లోపల్లి, వడ్డేపాలెం పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖాధికారి అన్ని తరగతుల విద్యార్ధుల అభ్యసన, పఠన సామర్ధ్యాలను నైపుణ్యాలను పరిశీలిస్తూ విద్యార్ధుల సామర్ధ్యాలు వారి తరగతి స్థాయి కంటేమిన్నగా ఉన్నాయని, ఉపాధ్యా యులను అభినందించారు. తదుపరి వడ్డేపాలెం పాఠశాల యొక్క ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ పరిశీలిస్తూ పాఠశాల మరమ్మత్తులు, కిటికీలు, తలుపులు, ప్రహరి గోడ తదిరత సదుపాయాలకు, మరమ్మత్తులకు మీ పాఠశాలను స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్‌మెంట్ కార్యక్రమంలో పెట్టి ఆ నిధుల ద్వారా పాఠశాల పూర్తి అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. ప్రహరి గోడ నిర్మాణానికి మండల పరిషత్ అధ్యక్షులుతో సంప్రదించి నిధులు వచ్చే విధంగా చూస్తామని తెలియజేశారు. తదుపరి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంను పరిశీలిస్తూ విద్యార్ధులను భోజనం ఎలా ఉంది అని అడుగగా చాలా బాగుందని తెలిపారు. ప్రతి రోజు నాలుగు పర్యాయాలు తప్పనిసరిగా పాఠశాల టాయిలెట్స్ ను శుభ్రం చేయాలని ఆయాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వి.లక్ష్మీ కాంతమ్మ, ఉపాధ్యాయురాలు విమల, ఎస్ఎంసీ చైర్మన్ మహేశ్వరి, సీఆర్ఎంటీ మాల్యాద్రి పాల్గొన్నారు.

## దగదర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు



**దగదర్తి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దగదర్తిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం సందర్భంగా కళాశాల యాజమాన్యం ఆహ్వానం మేరకు దగదర్తి మండల తెలుగు దేశం పార్టీ నాయకులు మాలేపాటి సుధాకర్, మాలేపాటి భాను ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఇరువురిని కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. అదే విధంగా కళాశాలకు మాలేపాటి సోదరులు అందించిన తోడ్పాటును కొనియాడారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. మాలేపాటి భాను మాట్లాడుతూ రాబోయే పరీక్షలు విద్యార్థులు చాలా భాగా రాయాలని, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల అభివృద్ధికి మాలేపాటి వారి తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. విద్యార్థుల పరీక్షకు అవసరమైన వాటిని అందజేశారు. మాలేపాటి సుధాకర్‌భాను రావడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పేపల కృష్ణ గోపాల్, నాగూర్, వర్ధినేని కృష్ణ, కడియాల వెంకటేశ్వర్లు, ముప్పాల సురేష్, ముప్పాల వెంకటేశ్వర్లు, వింజం సురేష్, కార్తీక్, వట్టిగుంట రవి, కాండ్రా కార్తీక్, మాలేపాటి అభిమానులు పాల్గొన్నారు.

## చెరువు ఆక్రమణలపై విచారణ చేపట్టిన అధికారులు



**మనుబోలు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** జట్ల కొండూరు గ్రామంలోని నిడుగుంట చెరువు అక్రమణలపై సోమవారం గ్రీవెన్స్ డే సందర్బంగా గ్రామానికి చెందిన దళితులు ఆ గ్రామ వైస్ ప్రెసిడెంట్ ఆవుల తులసీరాం అధ్యక్షతన చెరువు అక్రమణ గురించి కలక్టరేట్‌లో డిఆర్ఒ కి వినతి పత్రం అందజేశారు. అందుకు గాను శుక్రవారం చెరువు ఆక్రమణల గురించి అధికారులు విచారణ చేపట్టారు. అక్కడ పరిస్దితులు గమనించిన అధికారులు చెరువుకు ఆక్రమణలు తొలగించి బౌండరీలు ఏర్పాటు చేస్తామని అధికాలు తెలిపారు. అనంతరం ఆవుల తులసీరాం యాదవ్ మాట్లాడుతు పార్టీలకు అతీతంగా మంచి కార్యక్రమాలు చేయడానికి ఎల్ల వేళలా సహకారం అందిస్తానని తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఇరిగేషన్ ఏఇ వెంకటేశ్వర్లు, విఆర్ఒ సురేంద్ర, కూటమి ప్రభుత్వ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రాకతో ఆలయాలలో ఆధ్యాత్మిక శోభ



**కలువాయి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అన్ని ఆలయాలలో ఆధ్యాత్మిక శోభ కనబడుతుందని దేవాదాయ ,ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కున్నారు.కలువాయి మండలం దాచూరు గ్రామంలో అమరా శ్రీరాములు శ్రేష్టి కుటుంబసభ్యుల ఆద్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీపెనుశిల లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మండప ప్రారంబోత్సవంలో వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణాతో కలిసి శుక్రవారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు.అనంతరం జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆనం మాట్లాడుతు ముందుగా దాచూరు గ్రామంలో వ్యక్తిగతంగా అందరితో ఉన్న సంబంధాలు గుర్తు చేశారు. అదే విధంగా పెంచలకోన పుణ్యక్షేత్రంలో ప్రణాళిక బద్దంగా అభివృద్ది చేయనున్నట్లు తెలిపారు.టిటిడి ఆద్వర్యంలో అనేక అభివృద్ది కార్యక్రమాలు నిలిచిపోయి ఉన్నాయని త్వరలోనే పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ఆదూరుపల్లి నుండి గోనుపల్లి వరకు రెండు లైన్ల రోడ్డులను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.ఈ ప్రాంతాభివృద్దికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్ని విధాలా సహాయసహాకారాలు అందించేందుకు ఆయన దృష్టికి తీసుకొని వెళతామని ఆనం పేర్కున్నారు.సుమారు 80 లక్షల రూపాయాలతో నిర్మించిన నూతన కళ్యాణ మండపాన్ని నిర్వాహకులు ఆలనాపాలనా చూసుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఎమ్మెల్యే కురుగొండ్ల మాట్లాడుతు పుట్టిన గ్రామానికి ముందుకు వచ్చి అమరా శ్రీరాములు శ్రేష్టి కళ్యాణ మండపం నిర్మించడం అభినందనీయమని అదే విధంగా దాతలు సొంత గ్రామాల అభివృద్దికి ముందుకు రావాలని ఆయన కోరారు.అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అర్హులైన వారికి చెక్కులను అందజేశారు.ఈకార్యక్రమంలో పెంచలకోన ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ అమరా శ్రీరాములు శ్రేష్టి వారి కుటుంబసభ్యులు,ఎన్‌డిసిసి మాజీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, సోమశిల ప్రాజక్టు చైర్మన్ కేశవచౌదరి,గ్రామ సర్పంచ్ రాజల అనురాధ,కళ్యాణ మండపం నిర్మాణ పర్యవేక్షకులు పీర్ల సోదరులు నియోజకర్గంలో అన్ని మండలాల టిడిపి అధ్యక్షులు, మండల నాయకులు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## 2వసారి నిలిచిపోయిన 8ఐటమ్స్‌వేలంపాటలు హెచ్చుపాట రానందున 28కి వాయిదా



**వలేటివారిపాలెం పిబ్రవరి 21, ప్రభాతవార్త :** మాలకొండలో శుక్రవారం చేపట్టిన 11రకాల వేలంపాటల నిర్వహణ మరోసారి పడింది.కేవలం 3రకాల ఐటమ్స్‌కు మాత్రమే పాట ఖరారైంది.గత ఏడాదికంటే వీటి వలన రూ.3.2లక్షల ఆదాయం అదనంగా సమకూరింది. మిగిలిన 8 రకాల ఐటమ్స్‌కు హెచ్చుపాట రానందున ఈ నెల 28కి వాయిదా వేశారు.భక్తుల సౌకర్యార్ధం 2025-26 ఏడాదికి మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి భక్తులు సమర్పించు కొబ్బరిచిప్పలు, వస్త్రాలు,పాలు, నెయ్యి, వాహనాల పార్కింగు రుసుము వసూలు హక్కుతోపాటు,టెంకాయలు షాపు, ఫోటోలు, అద్దములు, పూలు, నిమ్మకాయలు,పూజాసామాగ్రిల షాపు,ఫ్యాన్సీ స్టోర్,టిఫిన్‌హోటల్,2బొమ్మల అంగళ్లు నిర్వహించుట, పాదరక్షలు మరియు సామాగ్రిని భద్రపరచుట తదితర 11రకాల ఐటమ్స్‌కు ఈ నెల 7న వేలం వేశారు.ఆ రోజు హెచ్చుపాట రానందున అన్ని రకాల పాటలు నిలిచిపోయాయి.తిరిగి శుక్రవారం 2వ సారి కొండమీద బహిరంగ వేలం వేశారు. ఖరారైన 3రకాల ఐటమ్స్ మాలకొండ ఆలయ డిప్యూటి కమీషనర్ సాగర్‌బాబు నేతృత్వంలో జరిగిన వేలం నిర్వహణకు కామేపల్లి పోలేరమ్మ దేవాలయ ఈవో యడవల్లి బైరాగి చౌదరి పర్యవేక్షణాధికారిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో 2బొమ్మలషాపులు,1 టిఫిన్ షాపుకే పాటలే ఖరారై నాయి.ఇందులో టిఫిన్‌షాపుకు స్దానికుడు వంకదారి కొండయ్య, పొన్నలూరు మండలానికి చెందిన మల్లెల కొండయ్యలు పోటీ పడ్డారు.గత ఏడాది రూ.9,16,000లుగల పాటను కామినేని కొండయ్య రూ.1,14,000లను పెంచి రూ.10,30,000లకి కైవసం చేసుకున్నారు అదేవిధంగా 1వ బొమ్మల అంగడి గత ఏడాది పాట రూ. 3,72,000లు కాగా ఈ ఏడాది కామినేని శివయ్య 1,28,000లు అదనంగా పెంచి రూ.5లక్షలకి కైవసం చేసుకున్నారు. ఇక 2వ బొమ్మల అంగడి గత ఏడాది పాట రూ.3,21,000లు, కాగా కామినేని మాధవరావు రూ.79వేలు అదనంగా పెంచి రూ.4లక్షలకు ఖరారు చేసుకున్నారు. తద్వారా ఈ 3పాటల మీద గత ఏడాది కంటే ఈ ఏడాది 3,21,000లు ఆలయానికి అదనంగా సమకూరింది. మిగిలిన 8రకాల ఐటమ్స్‌కు హెచ్చుపాట రానందున ఈ నెల 28వ తేదీకి వాయిదా వేసినట్లు పర్యవేక్షణాధికారి బైరాగి చౌదరి ప్రకటించారు.అయితే పాట నిర్వహణలో గత 7న జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా అధికారులు జాగ్రత్తపడ్డారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, సుబ్బారావుతోపాటు పాటదారులు పొదపాటి నరసింహం,ఇంటూరి శంకర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఉపాధికూలీలకు రూ.300ల వేతనం ఇవ్వాల్సిందే



**వలేటివారిపాలెం పిబ్రవరి 21, ప్రభాతవార్త:** ఉపాధికూలీలకు రోజుకు రూ.300ల వేతనం చెల్లించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఉపాధిహామీపథకం కందుకూరు అసిస్టెంటు ప్రాజక్టు డైరక్టర్ బాబూరావు నిర్వహకులుకు సూచించారు. ఆయన వలేటివారిపాలెంలో సంబందిత సిబ్బందితో సమావేశమైనారు.అసిస్టెంటు ప్రాజక్టు ఆఫీసర్ మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉపాధి పనులను సమీక్షించారు.తదుపరి ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కూలీలకు పనులు కల్పించాలన్నారు .రైతుల ప్రయోజనార్ధం ప్రతిగ్రామంలో 25కి తగ్గకుండా రైతువారి కుంటలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవి ధంగా శ్రమశక్తి సంఘాల ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఉపాధిపని నిర్వహణలో నిబ ందనలుకు విరుద్దంగా వ్యవహారిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఏపీడీ బాబూరావు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏపీవో మహేష్‌తోపాటు ఈసీ వంశీకృష్ణ,టీఏలు చింతా ప్రసాద్, చిన్న మాలకొండయ్య, అశోక్, నాగార్జునతోపాటు అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## జవహర్‌భారతి నర్సింగ్ కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన




**కావలిరూరల్, ఫిబ్రవరి21 ప్రభాతవార్త :** జవహర్‌భారతి నర్సింగ్ కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సును కళాశాల ప్రిన్సిపాల్ ఎస్తేర్ బ్యూలా అధ్యక్షతన శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నెల్లూరు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి క్యాన్సర్ ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.లక్ష్మి నర్సింగ్ విద్యార్ధులను ఉద్దేశించి మాట్లాడారు. క్యాన్సర్ వ్యాధిని ప్రారంభదశలోనే గుర్తిస్తే దానిని నివారించడం, జీవితకాలాన్ని పొడిగించడం సాధ్యమని అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. క్యాన్సర్‌వ్యాధి మొదటి, రెండు దశలలో ఎలాంటి నొప్పికాని, ఇబ్బందికాని ఉండదని, మూడు, నాలుగు దశల్లోనే నొప్పి, బాధ ఉంటుందని తెలియచేశారు. జంక్‌ఫుడ్స్, మరలామరలా కాగిననూనెతో చేసే ఆహారపదర్ధాలు, కృత్రిమ రంగులతో చేసే పిండివంటకాలు తీసుకునేటపుడు చాలా అప్రమత్తంగా ఉండాలని కోరారు. చిన్నవయసువారు క్యాన్సర్ వ్యాక్సిన్ గడువు ప్రకారం వేసుకోవాలని తెలియచేశారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎస్తేర్‌బ్యూలా మాట్లాడారు. ప్రతిఒక్కరూ బాల్యంనుంచే మంచి ఆహారపు అలవాట్లను కలిగిఉండాలని తెలిపారు. అనారోగ్యం సంభవించినపుడు దానికిగల పూర్వపరాలను కూలంకషంగా తెలుసుకుని తగిన వైద్యంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జవహర్‌భారతి డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యంనాయుడు, స్వయంఉపాధికోర్సుల సంచాలకులు డాక్టర్ ఆర్.మాల్యాద్రి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, నర్సింగ్ విద్యార్ధులు, విద్యార్ధిని, విద్యార్ధులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా మస్తానయ్య



**విడవలూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** మండలం దండిగుంట మాజీ సర్పంచ్ కాబోలు మస్తానయ్య కు వైకాపా మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఎంపికైనారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి నలపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తమపై నమ్మకంతో అప్పగించిన పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని తెలిపారు. మాజీ మంత్రి, మండల నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

## మహిళా పై దాడి ఇద్దరిపై కేసు నమోదు

**విడవలూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** విడవలూరు గ్రామానికి చెందిన గున్నం పద్మ అనే మహిళపై అదే గ్రామానికి చెందిన పాశం భాను ప్రకాష్, మరో వ్యక్తి కలసి దాడి చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం మధ్యాహ్నం చిల్లర వ్యాపారం చేసుకుంటున్నా పద్మ అప్పు ఇవ్వలేదని ఆమెపై అసభ్యకరంగా ప్రవర్తించి చంపుతామని బెదిరించినట్లు తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్ఐ పి.నరేష్ తెలిపారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఫిబ్రవరి21ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 1081 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్ధ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 61.025టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 650, పెన్నా డెల్టాకు 2630 కండలేరు వరద కాలువకు 200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం98.168మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందజేత



**విడవలూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** మండలం అలగానిపాడు గ్రామంలోని ఉన్నత పాఠశాల నందు సాయిల్ హెల్త్ కార్డల నమూనాల ఫలితాలు ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ శివ నారాయణ, సాయిల్ టెస్టింగ్ లాబరేటరీ ఏడిఏ కన్నయ్య ఆధ్వర్యంలో రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ మట్టి పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులను వాడినట్లయితే భూసారాన్ని కాపా డుతూ మంచి నాణ్యమైన పంటను పొందవచ్చు. అలాగే పెట్టుబడి ఖర్చును తగ్గించుకోవచ్చని రైతు లకు అవగాహన కల్పించారు. ఆమ్ల నేలలకు సాయిల్ హెల్త్ కార్డులో సూచించిన మోతాదులో సున్నంను, జిప్సంను వాడినట్లయితే నేల స్వభావాన్ని సవరించే అధిక దిగుబడులను పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలగానిపాడు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాసులు, సైన్స్ టీచర్ షేక్ షావలి, ఎంఏఒ పి.వెంకట కృష్ణయ్య, విఏఏ బి.కామాక్షి, సర్పంచ్ పి.శేషయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి డాక్టర్స్ విభాగం అధ్యక్షులుగా డాక్టర్ షేక్. అల్లాబక్ను



**బుచ్చి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** కోవూరు నియోజకవర్గం వైసిపి డాక్టర్స్ విభాగం అధ్యక్షులుగా డా క్టర్ షేక్. అల్లాబక్నుని నియమిస్తు పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు డాక్టర్ అల్లాబక్ను మా ట్లాడుతు తనపైన అపారనమ్మకం తో ఈ బాద్యతలు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధ న్‌రెడ్డికి, రాష్ట్ర వైసిపి అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి, నియోజకర్గంలోని వైసిపి నాయ కులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పార్టీని బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## మేకపాటి గౌతంరెడ్డికి ఘన నివాళులు



అనంతసాగరం, ఫిబ్రవరి21, ప్రభాతవార్త: మాజీ మంత్రి కీ.శే.మేకపాటి గౌతంరెడ్డి మూడవ వర్ధంతి వేడుకలు నెల్లూరులోని మేకపాటి నివాసంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలో వైసిపి మండల కన్వీనర్ బిజివేముల పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు తరలి వెళ్ళారు. జడ్పీటిసి సభ్యులు రాపూరు వెంకటసు బ్బారెడ్డి, కన్వీనర్ బిజివేముల పిచ్చిరెడ్డి, మండల నాయకులు మేకపాటి గౌతంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కన్వీనర్ మాట్లాడుతూ మేకపాటి గౌతంరెడ్డి చేసిన సేవలు, ఆయనతో తమకున్న అనుబంధం మర్చిలేనిదని ఆయన పేర్కొన్నారు.

## ఉదయగిరి మాజీ ఏఎంసీ అధ్యక్షులను పరామర్శించిన బొల్లినేని



**వింజమూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త** ఉదయగిరి మాజీ ఏఎంసీ అధ్యక్షులు దంతులూరి వెంకటేశ్వంరావును టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు పరామర్శించారు. వింజమూరులో వివాహ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెం కట రామారావు ముందుగా గత కొద్ది కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న దంతులూరి వెంకటేశ్వరరావును శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్యవిషయాలను అడిగితెలుసుకుని వారికి ధైర్యంచెప్పారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బొల్లినేని



**వింజమూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త** వింజమూరు టీడీపీ సీనియర్ నాయకులు గూడూరు రామచంద్రారెడ్డి- శ్రీవాణిల కుమారుడు శ్రీనాథ్ వివాహం శుక్రవారం స్థానిక శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు హాజరయ్యారు. ముందుగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. బొల్లినేని రాకతో నియోజకవర్గంలోని పలు మండలాల తెలుగుదేశం పార్టీ నేతలు వింజమూరుకు విచ్చేసి బొల్లినేనిని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వచ్చే విద్యాసంవత్సరం నుండి జూనియర్ కాలేజీ లో బైపిసికోర్స్



**బిట్రగుంట ఫిబ్రవరి 21 ప్రభా తవార్త:** బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో వచ్చే విద్యాసంవత్స రం నుండి బైపిసి కోర్స్ ప్రవేశపెడుతునట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి. శ్రీనివా సులు చెప్పారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల లో విద్యార్థుల అభిరుచులకు తగ్గట్టు కోర్స్‌లు ప్రారంభిసు_న్నా మన్నారు. ఈ వార్షికోత్సవంలో ఎంఈఓలు నర సిం హారావు, జయమ్మలు, మండల టిడిపికన్వీనర్ నాగేశ్వ రావు, కాండ్రా సతీష్‌నాయుడు, తదితరులు పాల్గొని వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

## తీర ప్రాంతంలో రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ పర్యటన



**బిట్రగుంట ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** బోగోలు మండలంజువ్వలదిన్నె తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ సిసోడియా పర్యటించారు. తీర ప్రాంతాల్లోని తుఫాను సెంటర్ల భవనాలను ఆయన పరిశీలించడంతోపాటు అనంతరం మత్స్యకారులతో సమావేశమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రభుత్వం నుంచి మీకు ఎలాంటి సహాయ సహకారాలు అందుతున్నాయి? ఇంకా ఏమైనా చేయాలా అని ఆరా తీశారు! తుఫాన్ షెల్టర్లు మరమ్మత్తులు ఎప్పటికప్పుడు చేపట్టి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ధన ప్రాణ నష్టాన్ని నివారించాలని సూచించారు. ఆయన వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ కావలి ఆర్డిఓ వంశీకృష్ణ మండల తాసిల్దార్ సురేష్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ భరత్ కుమార్, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## బీసీలకు ఉన్నది 30 రుణాలు.. వచ్చిందేమో 506 దరఖాస్తులు వడపోత ఎలా..?



కోవూరు, ఫిబ్రవరి 21ప్రభాతవార్త : కోవూరు మండలంలో బీసీ కులానికి సంబంధించి ప్రభుత్వం 30 మందికి రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించి ఈ మేరకు బీసీ వర్గాలను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. దీనికి సంబంధించి గడువు తీరే నాటికి 506 దరఖాస్తులు ఆన్‌లైన్‌లో రావడం జరిగింది. ప్రస్తుతం ఈ బీసీ రుణాలకు సంబంధించి గత రెండు రోజులుగా వారిచ్చిన దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని సంబంధిత గ్రామాల్లో ఉన్న వివిధ బ్యాంకుల మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు ఎంపీడీవో శ్రీహరిరెడ్డి పర్యవేక్షణలో చేపడుతున్నారు. ఉన్నదేమో 30.. 500 దరఖాస్తులు రావడవంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. గత ఐదు సంవత్సరాలగా అప్పటి ప్రభుత్వం ఇటువంటి రుణాల ప్రక్రియకు బ్రేక్ వేయడంతో ఈ పరిస్థితి నెలకొందని పలువురు నిరుద్యోగులు వాపోతున్నారు.

## టీబీపై అవగాహన అవసరం



కోవూరు, ఫిబ్రవరి 21ప్రభాతవార్త : కోవూరు మం డలం ఇనమడుగు , లేగుంటపాడు ఉన్నత పాఠశాలల్లో ఆరోగ్య సిబ్బంది, సూపర్ వైజర్ల ఎస్‌కే దిలీప్, సత్యనారాయణల ఆధ్వర్యంలో విద్యార్థులకు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. మాట్లాడుతూ ప్రాథమిక దశలో ఈ లక్షణాలు కనిపించిన వెంటనే ఉచితంగా ఈ వ్యాధికి సంబంధించిన నిర్ధారణ పరీక్షలను సామాజిక ఆరోగ్య కేంద్రంలో గానీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గానీ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన చేసుకోవాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు కె. చంద్రకిరణ్, వి. బాలాజీ ప్రసాద్, పెంచలమ్మ, సీహెచ్ కళావతి, ఆశాలు ఉన్నారు.

## జేబీఆర్‌లో విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ



కోవూరు, ఫిబ్రవరి 21ప్రభాతవార్త : కోవూ రులోని జేబీఆర్ పాఠశాలలో శుక్రవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో వారి సహకారంతో ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 26 మంది చిన్నారులకు కంటి అద్దాలను ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు షరీఫ్ పంపిణీ చేశారు. మాట్లాడుతూ ప్రభు త్వం కల్పించిన ఇటువంటి మంచి అవకా శాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవలన్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆప్తమాలిక్ అసిస్టెంట్ కె. లక్ష్మీప్రసన్న, పీఈటీ సాయికృష్ణ, ఆరోగ్య సిబ్బంది పుష్ప, విద్యార్థులు ఉన్నారు.

## వైసిపిప్రచార విభాగఅధ్యక్షుడుగా పుల్లా శ్రీనివాసులురెడ్డి



**కావలి, ఫిబ్రవరి21 ప్రభాతవార్త** వైసిపి కావలి నియోజకవర్గ ప్రచారవిభాగం అధ్యక్షుడుగా కావలి పట్టణ 34వ వార్డు ఇన్‌చార్జి పుల్లా శ్రీనివాసులురెడ్డిని వైసిపిరాష్ట్రపార్టి కేంద్రకార్యాలయం నియమించింది. ఈ మేరకు ఆయనకు శుక్రవారం తెలియచేశారు. వైసిపిపార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా 34వ వార్డు ఇన్‌చార్జిగా విశేషసేవలు అందించిన ఆయనకు ప్రచారవిభాగం అధ్యక్షుడుగా నియమించింది. ఈ సందర్భంగా పుల్లా శ్రీనివాసులురెడ్డి మాట్లాడారు. వైసిపిపార్టీలో చేరిన నాటినుండి నన్నుఒక తమ్ముడుగా చేరదీసి ప్రేమాభిమానాలు చూపిస్తున్న కావలి మాజీ ఎమ్మెల్యే, వైసిపి ఇన్‌చార్జి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆశీస్సులతో ఈ పదవి వచ్చిందని తెలిపారు. జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటానన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, కేంద్రనాయకత్వానికి ఎల్లపుడూ కృతజ్ఞతగా ఉంటానని, పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు.

## మనగొప్ప భాష మాతృభాష... మాతృభాషను గౌరవించాలి



**కావలి, ఫిబ్రవరి21 ప్రభాతవార్త** మాతృభాష చాలా గొప్పదని, మన మాతృభాషను అందరూ గౌరవిస్తూ ప్రత్యేకతను చాటిచెప్పాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. కావలి విశ్వోదయ బాలుర ఉన్నతపాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎన్.ద్వారకనాథ్‌చౌదరి అధ్యక్షతవ హించి మాట్లాడారు. విశ్రాంత ప్రధానోపాధ్యా యిని, పలుసంఘాల బాధ్యులు చాకలికొండ శారద, సామా జిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, ఉపాధ్యాయుడు సిహెచ్.బ్రహ్మయ్య, పాఠశాల గ్రేడ్‌వన్ హిందీపండిట్ జి.కళ్యాణి, టి.శ్రీనివాసరెడ్డి, పిఈటి కె.శివకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రపంచంలో ఉన్న 7వేల భాషల్లో ఎక్కువ వాడకంలో ఉన్న భాషలకే దీర్ఘకాలిక మనుగడ ఉంటుందని తెలిపారు. మాతృభాషను అమ్మభాష అనడం వెనుక తల్లిగర్భం నుండి భూగర్భంమీద పడినప్పటినుండి జీవించినంతకాలం మాట్లాడుకునే గొప్పభాష మాతృభాషగా ప్రత్యేకతగా విరిసిల్లుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ మాతృభాష తెలుగుసర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వంతోపాటు వివిధ సంస్థలు, విద్యాలయాలు కృషిచేయాలన్నారు.

## మూఢవిశ్వాసాలను రూపుమాపడమే జెవివి శాస్త్రీయ దృక్పథలక్ష్యం



**కావలి, ఫిబ్రవరి21 ప్రభాతవార్త** సమాజంలో ఉన్న మూఢవిశ్వాసాలను తొలగించి శాస్త్రీయ దృక్ప థాన్నిపెంచి, పర్యావరణాన్ని పరిరక్షించుకునేబాటలో జనవిజ్ఞానవేదిక పయనిస్తుందని పలువురు వక్తలు తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ భవనంలో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం వ్యాసరచన, చిత్రలేఖనపోటీలు జరిగాయి. ఈ సందర్భంగా జెవివి పట్టణ కమిటి బాధ్యులు డాక్టర్ పి.శివప్రసాద్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. సంవత్సరమంతా వివిధ కార్యక్రమాలు జరుగుతుంటాయన్నారు. జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా 21వ తేదీ నుండి 28వ తేదివరకు సైన్సుడే వారోత్సవాలను నిర్వహించడం జరు గుతుందన్నారు. అందులోభాగంగా ఈ రోజు వ్యాసరచన, చిత్రలేఖనపోటీలు నిర్వహించడం జరిగిం దన్నారు. ఫిబ్రవరి 28వ తేది సర్ సివిరామన్, రామన్ ఎఫెక్ట్ కనుగొన్నరోజును సైన్సుడేగా దేశవ్యాప్తంగా జరుపుకుంటారన్నారు. రేపటి పౌరులైన నేటిబాలలలో శాస్త్రీయత పెంచే విధంగా వివిధ అంశాలను ఎంపికచేసి వివిధ పోటీలను ఈ వారం నిర్వహిస్తున్నామన్నారు. నీటివనరుల సక్రమవినియోగం, నీటివృధాను అరికట్టడంపై విద్యార్థులకు ఆలోచన పెంచేవిధంగా వ్యాసరచన పోటీలు నిర్వహించామన్నారు. వ్యాసరచనపోటీలు 8,9,10 తరగతుల విద్యార్థులు సీనియర్లుగా, 6,7 తరగతుల విద్యార్థులు జూనియర్లుగా పోటీలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, సుబ్బరామశర్మ, కె.హరినారపరెడ్డి, షేక్.ఖాదర్‌బాష, చాకలికొండ శారద, ఎ.రమణయ్య, ప్రసాదరావు, కె.జాన్, జానకిరాం, కె.నారాయణ, తదితరులు పాల్గొని మాట్లాడారు.

## బిసి, కాపు కార్పొరేషన్ల రుణాలకోసం 6 వందలమంది దరఖాస్తులు



**కావలి, ఫిబ్రవరి21 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలంకు సంబంధించి బిసి, కాపు కార్పొరేషన్‌ద్వారా రుణములకోసం 6 వందలమంది వివిధ బ్యాంకులద్వారా దరఖాస్తులు చేసుకున్నారని కావలి ఎంపిడిఒ శ్రీదేవి శుక్రవారం తెలిపారు. ఈ నెల 24వ తేది మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. గ్రామపంచాయితి అయిన ఏరియా బ్యాంకు అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. రుణములకోసం దరఖాస్తు చేసుకున్నవారంతా మండలపరిషత్ కార్యాలయానికి రావాలని ఆమె తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృబాషా దినోత్సవం



**బుచ్చి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం లోని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కరస్పాండెంట్ నేలనూతల శ్రీధర్ మాట్లాడుతు ప్రపంచంలో ఏ భాషలో లేనన్న ప్రక్రియలు తెలుగు బాషాలో ఉన్నాయని ఆయన చెప్పారు. అ ష్టావధనం చాలా గొప్పదని అన్నారు. ప్రపంచంలో ఎక్కువ అక్షరాలు ఉన్న రెండో భాష తెలుగుభాషా అని ఆయన కొనియాడారు. తెలుగుబాషాలో ఉన్న కమ్మదనం ఎంత చెప్పినా చాలదని అన్నారు. ప్రతి ఒక్కరు మాతృభాష తెలుగు ను మరిచిపోకుండా ఏ స్దాయికి వెళ్ళిన మన మాతృబాషా తెలుగుబాషలో మాట్లాడాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## ఘనంగా గౌతంరెడ్డి వర్ధంతి వేడుకలు



ఆత్మకూరు, ఫిబ్రవరి21, ప్రభాతవార్త: దివంగతమంత్రి మేకపాటి గౌతంరెడ్డి మూడవ వర్ధంతి వేడుకలను ఆత్మకూరు పట్టణంలో వైసిపి జిల్లా ఉపాధ్య క్షుడు, మాజీ జడ్పీటిసి సభ్యులు, ప్రముఖ చిన్నపిల్లల వైద్యునిపులు డా క్టర్ చిల్లూరు ఆదిశేషయ్య ఆధ్వ ర్యం లో ఆత్మకూరు పట్టణంలోని గౌతం రెడ్డి మెమోరియల్ మున్సిపల్‌బ స్టాండ్ సెంటర్‌లో మేకపాటి గౌతంరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకులు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, యువ నాయకుడు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ పార్టీ ప్రముఖ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మీసేవా కేంద్రాల సమస్యలను పరిష్కరించాలి



**నెల్లూరు, ఫిబ్రవరి21 ప్రభాత వార్త -విద్య** రాష్ట్రంలోని మీసేవా కేంద్రాల్లోని సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర మీసేవా అసోసియషన్ ప్రతినిధులు అనిల్‌కుమార్, హమీద్‌లు పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర సచ్చివాలయంలో ఐటిశాఖ కార్యాలయంలో గ్రామ వార్డు సచ్చివాలయ డైరెక్టర్ ఎం.శివప్రసాద్ ఆధ్వర్యంలో అదనపు కమిషనర్ రాంనాథ్‌రెడ్డితో సర్వీసు ప్రొవైడర్లు, రాష్ట్ర మీసేవా సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సర్వీసు కొత్త ప్రొవైడర్లలో కలుగుతున్న ఇబ్బందులు, స్టేషనరీ సమస్యలు, ఆపరేటర్ సమస్యలు, టెక్నికల్ సమస్యలు, ఇంటిగ్రేషన్, ఆదార్ అనుమతి, చైల్డ్ అనుమతులు, తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు స్పందించిన డైరెక్టర్ శివప్రసాద్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కరానికి కృసిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులురవి, అంజన్, సారధి, పాపారావు గుప్తా, సత య, పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు చెల్లించండి : కమిషనర్




**అల్లూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** అల్లూరు నగర్ పంచాయతీ పరిధిలో ఇంటి పనులు సకాలంలో చెల్లించి నగర పంచాయతీ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా ఇంటి యజమానులకు విజ్ఞప్తి చేస్తున్నామని కమిషనర్ ఉమా మహేశ్వరరావు తెలిపారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరు నగర పంచాయతీ నుండి పంచాయతీ గా మారిన ఇంటి యజమానులు పాత బకాయిలు కచ్చితంగా చెల్లించవలసిందేనని ఒకవేళ ప్రభుత్వం వడ్డీ రాయితీ ప్రకటించిన

## నేత్రాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి



కోవూరు, ఫిబ్రవరి 21ప్రభాతవార్త : మానవుని శరీరంలో అత్యంత ముఖ్యమైన నేత్రాల పట్ల నిర్లక్ష్యం చేస్తే జీవితమే అంధకారం అయ్యే పరిస్థితి వస్తుందని కోవూరు మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో 90 మంది విద్యార్థినులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రభుత్వం ఇచ్చిన ఈ సదుపాయాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇచ్చిన ఈ కంటి అద్దాలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆప్తమాలిక్ అసిస్టెంట్ కె. లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ ఇటీవల కాలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్షల్లో గుర్తించిన వారికి ప్రస్తుతంకంటి అద్దాలను పంపిణీ చేయడంజరిగిందన్నారు. వీటిని విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయిని భారతి, ఫిజికల్ డైరెక్టర్ దేవిక, ఉపాధ్యాయురాలు గీతామాధురిలు పలు సూచనలు చేశారు.

## మార్చిలోగా నూరుశాతం నిర్మాణాలు పూర్తికావాలి



**కోవూరు, ఫిబ్రవరి 21ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని గ్రామాల్లో గృహ నిర్మాణాలు మరింత వేగవంతం చేసి మార్చిలోగా నూరుశాతం పూర్తిచేసేలా సంబంధిత మండలాల ఏఈలు ప్రత్యేక దృష్టి పెట్టాలని గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మోహన్ అన్నారు. కోవూరులోని గృహ నిర్మాణ శాఖ డీఈ కార్యాలయంలో శుక్రవారం కోవూరు నియోజకవర్గ పరిధిలోని గృహ నిర్మాణ శాఖ ఏఈలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయ ఉద్యోగులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమన్వయం చేసుకుని లబ్ధిదారుల్లో అవగాహన కల్పించి మార్చి నాటికి ఇచ్చిన లక్ష్యాలు పూర్తికావాలన్నారు. గతంలో ఈ కాలనీల్లో కాంట్రాక్టర్ వ్యవస్థ ద్వారా పలు నిర్మాణాల పనులు ఆగి ఉన్నాయని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అక్కడి నుంచి ఆదేశాలు రాగానే నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయన్నారు. ప్రస్తుతం ఏఈఎంఏవై 2.0 పథకం కింద సర్వే కొనసాగుతుందని, ఈ పథకం కింద నిర్మాణాలు చేపట్టే గృహాలకు కేంద్ర ప్రభుత్వం 1.50 లక్షల నిధులు మంజూరు చేస్తుండగా.. రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఈ సమీక్షలో గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి డీఈ వెంకటేశ్వరరెడ్డి, ఏఈ మాధవయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు.

## జీఏపీపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, ఫిబ్రవరి 21ప్రభాతవార్త :** కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి ఆయా మండలాల్లోని ఏఈలు జీఏపీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరులోని వ్యవ సా య శాఖ కార్యాలయంలో శుక్రవారం సబ్‌డివిజన్ పరిధిలోని ఐదు మండ లాలకు సంబంధించిన మండల వ్యవసా యాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్కో మండలానికి జీఏపీ కింద ఐదు మంది రైతులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ రైతులు తమ పొలంలో ఏయే రకం విత్తనాలను సాగు చేశారు.. ఏయే మందులు వాడారు.. ఎప్పుడు కోతకు వస్తుంది.. అనే విషయాలను ఒక ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను తయారు చేసేలా ప్రతి మండల వ్యవసాయాధికారి చొరవ తీసుకోవాలన్నారు. ఇంకా సబ్ డివిజన్ పరిధిలో ఏ మండలాల్లోనైనా ఈకేవైసీ పెండింగ్ ఉంటే వాటిని కూడా పూర్తిచేసేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ సమీక్షలో మండల వ్యవసాయాధికారులు ఇందిరావతి, కృష్ణయ్య, సురేంద్రరెడ్డి, శ్రీహరి, లక్ష్మి, తదితరులు ఉన్నారు.

## వైసీపీ ఎస్టీ సెల్ అధ్యక్షురాలుగా శ్రీలత



**కోవూరు, ఫిబ్రవరి 21ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ వైసీపీ ఎస్టీ సెల్ అధ్యక్షురాలుగా కోవూరు జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలతను రాష్ట్ర పార్టీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి సూచనల మేరకు పార్టీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదేశాలతో కోవూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డి ఎంపిక చేశారు. ఈ మేరకు శ్రీలత మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈపదవి ఇచ్చిన పార్టీకి ఎల్లవేలలా కృతజ్ఞురాలుగా ఉం టానన్నారు. తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన కోవూరు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. తన నియామకానికి సహాయ సహకారాలు అందించిన కోవూరు నియోజకవర్గ వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

## గీతాంజలిలో ఘనంగా మాతృభాషా దినోత్సవం



**కోవూరు, ఫిబ్రవరి 21ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం తెలుగు సభ మరియు కళాశాల హ్యాపీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాతృభాష సేవా శిరోమణి అంతర్జాతీయ కవి డాక్టర్ పెరుగు రామకృష్ణ మాట్లాడుతూ అన్ని భాషల్లో కల్లా తెలుగు భాష వైవిధ్యభరితమైన భాష అని, పాశ్చాత్య భాషల వ్యామోహంలో నేటి యువత మాతృభాష ప్రధాన్యాన్ని గుర్తించడం లేదన్నారు. యునిస్కో వంటి ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ సంస్థలు మాతృభాషలు యొక్క కీలకపాత్రను గౌరవించి అనేక భాషలను అంతర్జాతీయ భాషలుగా గుర్తించిందన్నారు. ముఖ్యంగా మాతృభాషలోనే విద్యాభ్యాసం చేసినప్పుడు విద్యార్థి యొక్క సర్వతో ముఖాభివృద్ధి జరుగుతుందన్నారు. జర్మనీ, చైనా, ఫ్రాన్స్, కొరియా వంటి దేశాలు తమ మాతృభాష ద్వారానే ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధి సాధించాయన్నారు. సుప్రసిద్ధ రచయిత వెంకటప్పయ్య మాట్లాడుతూ తెలుగు భాష అతి ప్రచీనమైనదని, అనేక యాసలు ఉన్నప్పటికీ తెలుగు ప్రజలు ఐక్యతా స్ఫూర్తిని చాటుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి విద్యార్థి బాల్యం నుంచి భాగవతం, రామాయణం, వేమన శతకం వంటి వాటిపై దృష్టి పెట్టాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ రవికుమార్‌లు పలు సూచనలు చశారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపినీ చేశారు.

## పారిశుధ్య కార్మికులు చేసిన సేవలు మరువలేనివి



**కోవూరు, ఫిబ్రవరి 21ప్రభాతవార్త :** కోవూరు మండలంలో సర్పంచ్‌లు వార్డు సభ్యులు పదవి ప్రమాణం చేసి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం కోవూరులోని వైసీపీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైసీపీ అధ్యక్షులు అత్తిపల్లి అనూప్‌రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం నాటికి పంచాయతీ పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు పూర్తయిందన్నారు. ఈ నాలుగు సంవత్సరాల పాటు అనేక సమస్యలను కూడా ఎదుర్కోవడం జరిగిందన్నారు. 2021లో వచ్చిన కరోనా , 2022లో వచ్చిన వరదల సమయంలో పారిశుధ్య కార్మికులు చేసిన సేవలు మరువరానివన్నారు. వారికి ఏమిచ్చినా రుణం తీరదన్నారు. అటువంటి విపత్కర సమయాల్లో అప్పటి ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చూపిన దాతృత్వం, సేవలు చరిత్రలో నిలిచిపోయాయన్నారు. తాము వార్డు సభ్యులుగా ప్రమాణం చేసే సమయంలో పారిశుధ్య కార్మికులకు 8 వేలు మాత్రమే జీతాలు ఉండేవని, అప్పటి ఉప సర్పంచ్ మైనుద్దీన్ చొరవతో వార్డు సభ్యుల సహకారంతో దానిని 12 వేలకు పెంచడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న వార్డు సభ్యులు అందరూ ఏకతాటిపై వచ్చి పారిశుధ్య కార్మికుల జీతాలను 18 వేలకు పెంచేలా చొరవ తీసుకున్నామన్నారు. మార్చి నెలనుంచి పెంచిన జీతాలు అమల వుతాయన్నారు. తనపై నమ్మకం ఉంచి మండల వైసీపీ కన్వీనర్‌గా తనకు బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. కోవూరు మండలంలో పార్టీని మరింతబలోపేతం చేసేలా పార్టీ అగ్రనాయకులు, కార్యకర్తలసహకారంతో ముందుకు సాగుతా నన్నారు. కోవూరు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన నేతలు, సర్పంచ్‌లు పార్టీ అగ్రనాయకులకు రుణపడి ఉం టానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రాజగోపాల్, వార్డు సభ్యులు ఉన్నారు.

## మాల కులం అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలి



**సీతారామపురం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** రాష్ట్ర మాల కా ర్పోరేషన్ చైర్మన్ డాక్టర్ విజయ్‌కుమార్‌ని కడప కలెక్టరేట్ లోమాల మహానాడు జిల్లా ఉపాధ్యాక్షులు బోగ్గవరపు రత్నం కలిశారు. మాల కులం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు.

## కమిషనర్‌ని స్వాగతించిన వైస్ చైర్‌పర్సన్,వైస్ చైర్మన్



**బుచ్చి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నూతన కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ డి.బాలకృష్ణను వైస్ చైర్ పర్సన్ పఠాన్ నస్రీన్,పఠాన్ మహబూ భాషా, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు షేక్,రహమత్, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ స్వాగతించారు. ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ అభివృద్ధికి కృషి చేయాలని కమీషనర్‌ని కోరారు.

## సిసోడియాను కలిసిన ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా శాఖ



**నెల్లూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త కలెక్టరేట్ :** శుక్రవారం నెల్లూరు జిల్లాకు విచ్చేసిన ప్రభుత్వ రెవెన్యూ కార్యదర్శి రాంప్రసాద్ సిసోడియా ఐఏఎస్‌ని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా శాఖ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు జిల్లాలో శిథిలా వస్థలోను ఇతర శాఖల ఆఫీసుల్లోనూ ఉన్న తాసిల్దారు, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల బిల్డింగులకు నూతన బిల్డింగులు మంజూరు చేయమని, గ్రామ సచివాలయాల్లోనున్న గ్రేడ్ 2 వీఆర్వోలను తహసిల్దారుల ఆఫీసుల పరిధిలో పనిచేసేలా చేయాలని కోరడమైనది. మెరుగైన రెవిన్యూ పరిపాలన కొరకు వీఆర్వో నుండి తహసిల్దార్ వరకు జిల్లా కేంద్రంలో శిక్షణ ఇచ్చేందుకు జిల్లా కలెక్టర్‌కి బడ్జెట్ విడుదల చేయమని కోరడమైనది. పై అంశములను అర్జీ రూపములో సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అల్లంపాటి పెంచలరెడ్డి, జిల్లా కార్యదర్శి కె. డానియల్ పీటర్ రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ బి.మురళీలు పాల్గొన్నారు.

## రోస్టర్ మిస్టేక్ క్లియర్ చేసి గ్రూప్2 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలి




**నెల్లూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త – కలెక్టరేట్ :** రాష్ట్ర మిస్టర్ క్లియర్ చేసి గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని గ్రూప్ 2 విద్యార్థులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. విద్యార్థులు మాట్లాడుతూ మేము ప్రస్తుతం గ్రూప్స్ 2, మెయిన్స్ పరీక్షలకు, సిద్ధం అవుతు న్నామని, కానీ 2023 డిసెంబర్‌లో, విడుదల చేసిన నో టిఫికేషన్ రోస్టర్ విధానంలో, పాలు సరిదిద్దిన తర్వాత ,మెయిన్ పరీక్షలు నిర్వహించి వేలాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తు, వారి ఆశయాలను కాపాడి , వారి జీవితాలు ఆదుకోవాలని విద్యార్థులు, కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.

## గౌతమన్న ఆశయ సాధనకు కృషి చేస్తా



**ఆత్మకూరు,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:** దివంగత మంత్రి గౌతంరెడ్డి తృతీయ వర్ధంతిని నెల్లూరులోని మేకపాటి నివాసంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన గౌతంరెడ్డి చిత్రపటం వద్ద మాజీ ఎంపి గౌతంరెడ్డి తల్లిదండ్రులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఉదయగిరి వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, అభినవ్‌రెడ్డిలు నివాళులర్పించారు. తృతీయ వర్ధంతి వేడుకల్లో మాజీ మంత్రులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దెల గురుమూర్తి, మాజీ టిటిడి బోర్డ్ చైర్మెన్ భూమన కరుణాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, మాజీ జడ్పీ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి తదితరులు పాల్గొని గౌతంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలతో పాటు జిల్లా నలుమూలల నుండి వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు భారీగా తరలి వచ్చి గౌతంరెడ్డిచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 8సంవత్సరాల తన రాజకీయ జీవితంలో నూరేళ్ళ ఖ్యాతిని సంపాదించుకున్న వ్యక్తి గౌతంరెడ్డి అని పలువురు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ గౌతంరెడ్డి మరణం తమ కుటుంబంలో అత్యంత విషాదకర సంఘటన అని ప్రజాసేవ చేస్తూ రాజకీయంగా మంచి పేరు తెచ్చుకుంటున్న సమయంలో ఆయన తమందరి నుంచి దూరమయ్యారని గుర్తు చేశారు. పలు శాఖల మంత్రిగా ఆయన మూడేళ్ళపాటు పదవి నిర్వహించిన సమయంలో రెండు సంవత్సరాల పాటు కరోనా ప్రపంచాన్నే నిలిపివేసిందని, ఒక్క సంవత్సరం మంత్రిగా చేసిన పనులు మరో 30సంవత్సరాల పాటు ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకునేలా పారిశ్రామికాభివృద్ధి చేశారన్నారు. ఆత్మకూరు నియోజకరవ్గంలో కూడా ప్రణాళికతో కూడిన అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధికి గౌతమన్న కోరుకున్నదానికంటే రెండింతల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. దివంగత మంత్రి గౌతంరెడ్డి రాజకీయాలకు అతీతంగా అందరివాడిగా , నిస్పక్షపాతిగా మచ్చలేని నేతగా ఎదిగారని, ఆయన ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు అందజేసిన సేవలను ఎవరూ మర్చిపోలేరన్నారు. జిల్లాలోనే ఆత్మకూరు నియోజకవర్గాన్ని రోల్‌మోడల్‌గా ఉంచుదామని ఆయనఅనుకున్నారని ఆయన అనుకున్న అభివృద్ధ్ని తప్పక చేసి చూపిస్తామన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## స్టోర్స్‌ను పరిశీలించిన కృష్ణారెడ్డి



**నెల్లూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త–వైద్యం :** గూడూరు గోపాలపురం, నెల్లూరు నగరంలోని విద్యుత్‌లో ఉన్న కరెంటుకు సంబంధించిన పరికరాలను ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ జనరల్ మేనేజర్ అస్సెస్మెంట్, ఎంక్వైయిరీస్ ఎం. కృష్ణారెడ్డి శుక్రవారం పరిశీలించారు. మెటీఇయల్స్ అన్ని రికార్డు ప్రకారం సక్రమంగా ఉన్నాయో లేదో అని పరిశీలిం చారు. ట్రాన్స్‌ఫార్మర్స్ ఆయిల్ డ్రమ్స్, కేబుల్ జాయింట్ కిట్స్, వీసీబీలు, కాసారమ్స్, ఇతర సామాగ్రిని తనిఖీ చేసి రికార్డ్స్‌ను పరిశీలించడం జరిగింది. మెటీరియల్ స్టాక్‌ను కూడా చెక్ చేయడం జరిగింది. కంపెనీ నుండి వచ్చే మెటీరియల్స్ నాణ్యతను పరిశీలించారు. ఫీల్డ్ నుండి వచ్చే మెటీరియల్ రిక్విజేషన్ కరెక్ట్‌గా ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నెల్లూరులో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయ్‌ని మర్యాదపూర్వకంగా కలిశాడు. ఎస్‌ఈ ఛాంబర్లో అకౌంట్ ఆఫీసర్, అసిస్టెంట్స్ అకౌంట్ ఆఫీసర్స్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల్ ప్రాక్టీస్ కేసులలో వినియోగదారునికి నోటీసులు సక్రమంగా అందడం లేదని వాటిని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్ పరిశీలించాలని తెలిపారు. వినియోగదారులు సక్రమంగా నోటీసు ఇవ్వకపోతే వినియోగదారుడు ఏ విధంగా డబ్బులు కడతాడని అడగడం జరిగింది. మొదటగా వినియోగదారునికి నోటీసులు అందిన తరువాత వారం రోజులు లోపల 50శాతం అమౌంట్ కట్టి డీఈ అసెస్మెంట్‌కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. డీఈ అస్సెస్మెంట్ ఫైనల్ ఆర్డర్ ఇవ్వడం జరుగుతుంది. ఫైనల్ ఆర్డర్‌కు సంతృప్తి చెందని వినియోగదారుడు 10 రోజుల లోపల ఎస్‌ఈ అస్సెస్మెంట్‌కు అప్పీల్ చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకౌంట్ ఆఫీసర్ విజిత, డిస్ట్రిక్ స్టోర్స్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.శంకరయ్య, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ బొబ్బిలి సురేఖ, అసిస్టెంట్ ఇంజనీర్స్ మల్లిఖార్జున, ప్రసాద్ పాల్గొన్నారు.

## ఇళ్ళ మధ్యలో బొగ్గుల బట్టి



**ఆత్మకూరు,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లి సచివాలయం ప్రక్కన గ్రామ నడిబొడ్డులో ఎలాంటి అనుమతులు లేకుండా బొగ్గుల బట్టి ని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బొగ్గుల బట్టి ఏర్పాటు చేసి నిత్యం పదుల సంఖ్యలో కూలీల చేత బొగ్గులు భారీగా కాలుస్తున్నారు. దీంతో గ్రామంలో పొగ, గాలిలో దుమ్ము ఇళ్ళలోకి వస్తుండడంతో పలువురు గ్రామస్తులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అయినా నాకు అన్ని అనుమతులున్నాయని మీకు నచ్చినచోట ఫిర్యాదు చేసుకోమని అనడంతో పలువురు గ్రామస్తులు నాలుగురోజుల క్రితం మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. అయినా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వచ్చి బొగ్గుల బట్టి తీసివేసి కాలుష్యాన్ని నియంత్రించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పవిత్రమైన ఇస్తిమా శాంతి సభకు గట్టి బందోబస్తు



**కొడవలూరు(విడవలూరు), ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** రాష్ట్ర నలుమూలల నుండి ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఇస్తిమా శాంతి సభకు లక్షల సంఖ్యలో పాల్గొనడం జరుగుతుందని రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం చంద్రశేఖరపురం గ్రామంలో జరిగే ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని కోవూరు, బుచ్చి, కొడవలూరు సీఐలకు, ఎస్ఐలకు, హెడ్, కానిస్టేబుల్‌లకు సూచించారు. జరగబోయే మూడో రోజుల ఇస్తిమా శాంతి సభకు నిఘా పెట్టాలని తెలియజేశారు. కొడవలూరు సిఐ సు రేంద్రబాబు, బుచ్చి సీఐ శ్రీనివాసులు రెడ్డి, కోవూరు సిఐ సుధాకర్ రెడ్డి, కొడవలూరు ఎస్సై కోటిరెడ్డి, కోవూరు ఎస్సై రంగ నాథ్ గౌడ్, ఏఎస్ఐలు హెడ్, కానిస్టేబుల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కొట్లాది రూపాయల నిధులు విడుదల చేస్తున్న కేంద్రం



**నెల్లూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త –వైద్యం :** కూటమి ఏర్పడిన అనంతరం ఏపీకి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కోట్లాది నిధులను విడుదల చేస్తున్నాడని అనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదని 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి లంక దినకర్ తెలిపారు. శుక్రవారం నగరంలోని రామ్మూర్తి నగర్, వర్చ్యాస బిల్డింగ్‌లో జరిగిన మేధావుల సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రధాని నరేంద్ర మోడీ మూడో సారి ప్రధానమంత్రి అయిన తర్వాత ప్రవేశపెట్టి ఈ బడ్జెట్ మొత్తం రూ.50,65,000 కోట్లు అని తెలిపారు. ఈబడ్జెట్‌ను మహిళలు, యువత, మధ్య తరగతి అన్ని వర్గాల వారిని దృష్టిలో ఉంచుకుని రూపొందించారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉద్యోగస్తుల విషయంలో రూ.12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు ఇచ్చారని, దీని వల్ల కేంద్ర ప్రభుత్వానికి రూ.1 లక్ష కోట్ల నష్టం వచ్చినా, ఉద్యోగస్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. రెండు స్వయం గృహాల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు 36 రకాల లైఫ్‌సేవింగ్ డ్రగ్స్‌పై కస్టమ్స్ డ్యూటీ రద్దు వంటి ప్రయోజనాలు అందించినట్లు తెలిపారు. అదే విధంగా ఈ బడ్జెట్ అంత్యోదయ స్ఫూర్తితో రూపొందించారని, పథకాలు చివరి వ్యక్తి వరకు చేరాలన్న ఉద్దేశంతో ప్రణాళిక రూపొందించారని అన్నారు. ఇది కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 8వ బడ్జెట్ అని తెలిపారు. మూలధన వ్యయాన్ని ఉద్దేశించి, రూ.10.18 లక్షల కోట్ల పెట్టుబడులతో ఉత్పాదక ఆస్తుల అభివృద్ధికి ఊతం ఇస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రాలకు దీర్ఘకాలిక వడ్డీ లేని రుణంగా రూ.1.50 లక్షల కోట్లు కేటాయించడం శుభపరిణామమని, రాష్ట్రాలు సమన్వయంతో రూ.25 లక్షల కోట్లు మూలధన వ్యయం చేసే అవకాశముందని తెలిపారు. పట్టణాల అభివృద్ధికి రూ.1లక్ష కోట్లు, గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీటి కోసం జలజీవన్ మిషన్‌ను 2028 వరకు పొడిగించారని వివరించారు. నెల్లూరుకు అమృత్ పథకం కింద రూ.125 కోట్లు కేటాయించారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రైల్వే బడ్జెట్ కింద రూ.9,412 కోట్లు కేటాయించారని తెలిపారు. స్వయం సహాయక గ్రూపుల కోసం గ్రామీణ క్రెడిట్ కార్డుల ద్వారా బ్యాంకింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపరిచారని అన్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రానికి రూ.57,57000 కోట్లు వాటాగా వస్తాయని, కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రూ.30వేలు నుంచి రూ.40వేల కోట్లు రావచ్చని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఇప్పటి వరకు రూ.18వేల కోట్లు కేటాయించగా, 41.50 మీటర్ల ఎత్తు నీరు నిల్వ ఉండే విధంగా రూ.12,157 కోట్లు ఆమోదించారని, 2025–26 ఆర్థిక సంవత్సరానికి రూ.5,936 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.15వేల కోట్ల గ్రాంట్‌ను ఈ ఆర్థిక సంవత్సరానికి విడతల వారీగా విడుదల చేస్తుందని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.3,295 కోట్లు, వైజాగ్ పోర్టుకు రూ.730 కోట్లు, ఆహార సబ్సిడీకి రూ.2,03,420 కోట్లు కేటాయించారని వివరించారు. నెల్లూరు జిల్లాకు రూ.2,500 కోట్లు ఎరువుల సబ్సిడీ అందిందని, కిసాన్ సమ్మాన్‌యోజన కింద నెల్లూరు రైతులకు రూ.6వేలు చొప్పున 1,68,000 మందికి అందిస్తున్నట్లు తెలిపారు. సోమశిల– కండలేరు ప్రాజెక్టులను దీర్ఘకాలిక నీటి వనరులుగా గుర్తించాలని, నెల్లూరు జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఇంత సమగ్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి నరేంద్రమోడీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డి, అడ్వకేట్ రంగరాజన్, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, రాష్ట్ర సహ ట్రెజరర్ కందుకూరు సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ఆంజనేయ రెడ్డి, కమల, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు పెంచలయ్య, నరసింహనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరబోలు రాజేష్ గద్దం విజయ్ కుమార్, యశ్వంత్ సింగ్, జిల్లా కార్యదర్శి కాసా సీనయ్య, దాసరి ప్రసాద్, చిలకా ప్రవీణ్ కుమార్, పరుశురాం, ట్రెజరర్ సీవీసీ సత్యం, మహిళా మోర్చా అధ్యక్షరాలు కరణం సుభాషిణి, సోషల్ మీడియా కన్వీనర్స్ ముని సురేష్, పిడుగు లోకేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు,ఫిబ్రవరి 21ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 2023–24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు, సచివాలయ భవన నిర్మాణ పనులు కాలువ పనుల తనిఖీలపై సామాజిక తనిఖీ బృందాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ రిసోర్స్ పర్సన్ నీలకంఠం అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చయేపట్టిన వివిధ అభివృద్ధి పనులు సామాజిక తనిఖీ చేసే బృందాల సభ్యులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడెతూ ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం మూడు రోజుల పాటు ఈ తనికీ బృందాలు ఉండి నిర్దేశించిన ప్రమాణంలో పనులు జరిగాయా లేదా అనే విషయాలను నిశిత పరిశీన చేపట్టి నివేదిక తయారు చేయాలన్నారు. అదేవిధంగా ఆయా పంచాయతీల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి గ్రామ సభ నిర్వహించి ఆ నివేదికను కూడా మండలంలో జరిగే గ్రామసభలో నివేదిక అందజేయాలన్నారు. ఈ సమీక్షలో ఎంపీడీవో శ్రీహరిరెడ్డి ఉన్నారు.

## కమిషనర్‌ని సన్మానించిన దొడ్ల కోదండరామిరెడ్డి



**బుచ్చి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ డి.బాల కృష్ణను బుచ్చి రెడ్డిపాళెం టిడిపినాయ కులు,సిహెచ్‌సి డైరెక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డి సన్మానించారు. నగర పంచాయితీ అభివృ ద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. నగర పాలక పంచాయితీలో కొన్ని సమస్యలు కమీషనర్ దృష్టికి తీసుకొని వచ్చారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట పలువురున్నారు.

## నేడు మంత్రులు,ఎంపి పర్యటన



**సంగం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** సంగంలోని పిఏసి భవనాన్ని శనివారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహార్,రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వస్తున్నట్లు టిడిపి మండలాధ్యక్షులు గుళ్ళపల్లి శ్రీనివాస యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు మంత్రులు రైసు మిల్లును,ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని నాయకు లు, కార్యకర్తలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కర్నాటి రవీంద్రరెడ్డి, కోటు రమణారెడ్డి ,బాణా శ్రీనివాసులురెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు బాబు, కాకు వెంకటేశ్వర్లుయాదవ్, పగడాల రఘురామయ్య, కాకు వెంకటేశ్వర్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.మంత్రుల పర్యటనలను మంత్రి ఆనం పిఏ హాషరఫ్ అధికారులు పరిశీలించారు.

## ఇంతియాజ్‌కు ఘనసత్కారం



**నెల్లూరు,ఫిబ్రవరి21 ప్రభాతవార్త–విద్య :** మదీనా వాచ్ అధినేత, అంతర్జాతీయ హ్యూమన్‌రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీగా ఎంపికైన సందర్భంగా షేక్. ఇంతియాజ్ ను శుక్రవారం నగరంలోని స్థానిక బారకాసు సెంటర్‌లోని మజ్జిద్‌లో కమిటి అధ్యక్షులు గౌస్‌బాషా ఆధ్వర్యంలో శాలువాలు కప్పి, పుష్ప గుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతు పదవి వచిన సందర్భంగా తనపై ఆదరాబిమానాలు చూపిస్తున్న అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసకువస్తే దాని పరిష్కారానికి శక్తి వంచన లేకుండా పాటుపడతామన్నారు. అందరికి అందుబాటులోఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని పొట్టేపాలెం గ్రామంలో 39వ రోజు ప్రారంభమైన గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమంలో గ్రామ మొత్తం ఏకమై ఆయనతో తరలివచ్చింది. పుట్టే పాలెం గ్రామ ప్రజలు గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆయనతో ఏకమై ముందుకు సాగారు. గజమాలలు మహిళల హారతులతో గ్రామంలోకి తన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రతి ఒక్కరిని పలకరించుకుంటూ వెళుతూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తే ప్రజల వాస్తవిక సమస్యలు తెలుస్తాయని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాటల్లే స్ఫూర్తిగా తీసుకుని గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించాను. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. ముచ్చటగా మూడోసారి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి భారీ మెజార్టీ ఇచ్చిన రూరల్ ప్రజలకు రుణపడి ఉంటాం అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సగరు. ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. నిత్యం ప్రజల కోసం ప్రజల్లోనే ఉంటాం అని ఆయన తెలిపారు.

## గ్రామాల్లో పూర్వ వైభవం :ఎమ్మెల్యే



**వెంకటాచలం, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** విధ్వంసం నుంచి పూర్వవైభవం దిశగా ఏపీ కూటమి ప్రభుత్వ పాలనతో రాష్ట్రానికి మంచి రోజులు ఐదేళ్లూ చేసిన పాపాలకు వైసీపీ నేతలకు నోరు తెరిచే హక్కు కూడా లేదుమొదట వాళ్ల షర్మిల వ్యాఖ్యలకు సమాధానం చెప్పాలివిక్రమ సింహపురి యూనివర్సిటీలో ఉద్యోగాలు అమ్మేసుకున్న కాకాణి అండ్ బ్యాచ్ వెంకటాచలం మండలం కాకుటూరులో రూ.15 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సోమిరెడ్డికి ఘనస్వాగతం పలికిన కాకుటూరు వాసులు మీడియాతో సోమిరెడ్డి కామెంట్స్ ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రధానంగా వ్యవసాయం, ఇరిగేషన్, సెంట్రల్ గవర్నమెంటు 60 శాతం నిధులు ఇచ్చే డ్రిప్ ఇరిగేషన్ పథకం ఐదేళ్లూ ఊసేలేకుండా పోయిందివైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రి కలెక్షన్లలో మునిగితేలితే ఇరిగేషన్ మినిస్టర్ డాన్సులకు పరిమితమయ్యారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెడుతున్నారు ప్రజలకు తాగునీరు అందించే జగన్ రెడ్డి ఏటా ప్రకటిస్తామన్నా జ్యాబ్ కాలెండర్ ఏమైపోయింది...డీఎస్సీ నోటిఫికేషన్లు ఏమైపోయాయో ఒక ముఖ్యమంత్రికి ఎలాంటి లక్షణాలు ఉండకూడదో...అలాంటివన్నీ పెట్టుకుని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు మిర్చికి రూ.7 వేలు ధర నిర్ణయిస్తూ 2020లో జీఓ ఎంఎస్ నెం 28 ఇచ్చిన జగన్ రెడ్డి ఈ రోజు మొసలి కన్నీరు కారుస్తున్నారు మా కూటమి ప్రభుత్వం మిర్చి రైతులకు అండగా ఉంది. కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది..ధర కూడా రోజురోజుకీ పెరుగుతోందిజగన్మోహన్ రెడ్డి మొదట తోడబుట్టిన చెల్లెలు మాటకు సమాధానం చెప్పాలని నా స్నేహితుడు కాకాణికి హితవు పలుకుతున్నాను ఐదేళ్ల చేసిన పాపాలకు కాకాణి లాంటి వారు నోరుమూసుకుని ఉండాలి. దమ్ముంటే షర్మిల మాటలకు సమాధానం చెప్పాలి విక్రమ సింహపురి యూనివర్సిటీ ఏర్పాటు కోసం కాకుటూరు రైతులు తమ భూములను త్యాగం చేశారు.

## మెతుకు రమేష్ చిత్రపటానికి నివాళులర్పించిన డాక్టర్ నాయుడు



**బిట్రగుంట, ఫిబ్రవరి21 ప్రభాతవార్త :** రాష్ట్రకాపునాడు ప్రధానకార్యదర్శి స్వర్గీయ మెతుకు రమేష్‌బాబు మొదటి వర్ధంతి కార్యక్రమం శుక్రవారం బోగోలు బిట్రగుంటలోనివారి స్వగృహంనందు జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి మాజీ మున్సిపల్ ఛైర్మన్, ప్రజావైద్యులు డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు పాల్గొని స్వర్గీయ మెతుకు రమేష్‌బాబు చిత్రపటానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామిశెట్టి వెంకటసుబ్బారావు చారిటబుల్‌ట్రస్ట్ ఛైర్మన్ రామిశెట్టి వెంకటసుబ్బారావు, కాపునాడు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మెతుకు రాజేశ్వరి, డాక్టర్ ప్రభాకర్‌నాయుడు వైద్యశాల పిఆర్ఓ అక్కిలిగుంట ఆనంద్, స్వర్గీయ మెతుకు రమేష్‌బాబు కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రీత్ అనలైజర్స్ అందజేసిన రెడ్ క్రాస్



**నెల్లూరు క్రైమ్ ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు జిల్లా పోలీస్ శాఖకు సంస్థ తరపున ఆరు బ్రీత్ అనలైజర్‌లను అందించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాల యంలో ఎస్పి జి కృష్ణకాంత్‌ను రెడ్ క్రాస్ ప్రతినిధులు కలిసి వాటిని అందజేశారు. కలెక్టర సూచనల మేరకు 6బ్రీత్ ఎనలైజర్లను అందించిన రెడ్ క్రాస్ సొసైటీని ఎస్పీ అభినందించారు. ఇటీవల జరిగిన రోడ్ సేఫ్టీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ సూచనల మేరకు రెడ్ క్రాస్ సొసైటీ వారు 6 బ్రీత్ ఎనలైజర్‌లను అందజేయడం పట్ల కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి సహాయ సహకారాలు అందిండంలో రెడ్ క్రాస్ సంస్థ ఎప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు. రెడ్ క్రాస్ చైర్మెన్ వాకాటి విజయ కుమార్ రెడ్డి, వైస్ చైర్మెన్ సిహెచ్.జనార్ధన్ రాజు, ట్రెజరర్ సురేష్ కుమార్ జైన్, కార్యవర్గ సభ్యులు కె.శ్రీహరి రెడ్డి, వై.సురేష్, డిస్ట్రిక్ట్ సెక్రెటరీ పి.మస్తానయ్య, ట్రాఫిక్ సీఐ వెంకటరెడ్డి, ఎస్‌బి 1 సీఐ వెంకటేశ్వర రావు , పాల్గొన్నారు.